RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



09 మే 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:292

# ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**"భారత సార్వభౌమాధికారం వైపు కన్నెత్తి చూసినా.. అలాంటి వారికి ఈ భూమి మీద నూకలు చెల్లినట్టే. భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతుంది. మా వీర జవానులు తలుచుకుంటే ప్రపంచ పటంలో మీ ఉనికి లేకుండా చేయగలరు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగ్రవాదులను హెచ్చరించారు.

"భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ఎవరూ ఆపలేరు. భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని చెప్పారు.

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ముఖ్యమంత్రి ముందుండి ర్యాలీ నిర్వహించారు.

నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి చిత్రపటాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తో కలిసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ, వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్‌కు గట్టిగా హెచ్చరించారు.

భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని ఈ తెలంగాణ గడ్డమీద నుంచి ఇవ్వడానికే ఈ ర్యాలీ నిర్వహించామని చెప్పారు.

"భారత వీర జవాన్లకు అండగా నిలబడి, వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వడానికి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాల ప్రతినిధులు, మాజీ ఆర్మీ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, సచివాలయ ఉద్యోగులంతా వేలాదిగా ఈ సంఘీభావ ర్యాలీకి తరలివచ్చి మన సైనికులకు అండగా నిలిచినందుకు అందరికీ అభినందనలు.

పాకిస్తాన్ ఉగ్రవాదులకు, పాకిస్తాన్ పాలకులతో పాటు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి ఈ దేశ సార్వభౌమాధికారంపై దాడి చేయాలనుకున్న ప్రతి ఒక్కరికీ ఈ ర్యాలీ ద్వారా హెచ్చరిస్తున్నాం. మా వైపు కన్నెత్తి చూసినా ఈ భూమి మీద మీకు నూకలు చెల్లినట్టే. ఈ భూమి మీద నివసించడానికి మీరు అర్హత కోల్పోయినట్టే.

శాంతి ద్వారానే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందాం. పాకిస్తాన్‌కు సైతం స్వతంత్రం వచ్చిందంటే అమరుడైన మహాత్మాగాంధీ శాంతియుత పోరాటం వల్లే. అమరుడైన మహాత్మాగాంధీ శాంతి సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న 140 కోట్ల భారతీయులు ప్రపంచంలో శాంతిని కోరుకుంటూ అభివృద్ధి పథం వైపు దేశాన్ని నడిపించాలని కోరుకుంటున్నారు. భారతదేశం ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఒక గొప్ప స్ఫూర్తినిచ్చే దేశంగా నిలబెట్టాలని కోరుకుంటున్నారు.



గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు

మా శాంతిని, మా శాంతి ఆకాంక్షను, చేతగాని తనంగా ఎవరైనా భావిస్తే, మా భూ భాగంలో కాలుమోపి మా ఆడబిడ్డల నుదిటి సిందూరాన్ని తుడిచివేయాలని అనుకుంటే వారిని నేలమట్టం చేసే శక్తి మా వీర సైనికులకు ఉంది. వారికి 140 కోట్ల భారతీయులు అండంగా నిలబడుతారు. జై హింద్" అంటూ ముగించారు.

ఈ ర్యాలీలో మంత్రివర్గ సహచరులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన ప్రతినిధులు, మాజీ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ వారసత్వ సంపదను కాపాడుకుంటూ, ఇక్కడి ప్రకృతిని పరిరక్షిస్తూ దీన్ని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. సహజ వనరులు, సంపద కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో ఈ నగరాన్ని పునరుద్ధరించాలన్న ఆలోచనతోనే హైడ్రాను ప్రారంభించామని వివరించారు.

ట్యాంక్‌బండ్ బుద్ధభవన్‌లో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (HYDRAA) కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైడ్రాకు కేటాయించిన 122 వివిధ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైడ్రా ఆవశ్యకతను వివరించారు. "హైడ్రా అంటే ఇదేదో కేవలం పేదల ఇండ్లు కూల్చడానికన్నట్టు కొందరు చిత్రీకరిస్తున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగరంలో తలెత్తే సమస్యలు ఎవరు పరిష్కరించాలన్న విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గమనించి నిపుణులతో చర్చించి హైడ్రాను తెచ్చాం.

ఆక్రమణలను తొలగించడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం, కబ్జాలను అరికట్టడం, నాలాల పునరుద్ధరణ, నీటి కాలుష్యాలపై చర్యలు తీసుకోవడం, వర్షాలు, వరదల వంటి విపత్తు సమయాల్లో సహాయక చర్యల్లో పాల్గొనడం, ప్రజా ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించడం వంటి అనేక కార్యక్రమాలు చేపడుతుంది.

హైడ్రాపై అతిపెద్ద సామాజిక బాధ్యత పెట్టాం. ఇందులో పనిచేసే వారికి ఉద్యోగం కాదు. కాజ్యువల్ గా పనిచేస్తే కుదరదు. హైడ్రా మానవీయ కోణంలో పనిచేయాలి. నిరుపేదల పట్ల ప్రేమతో, పెద్దోళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి. పేదవారిని ఆదుకోవడానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు తయారు చేయాలి. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది.

ఇది ఓల్డ్ సిటీ కాదు, ఒరిజినల్ సిటీ. దీన్ని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది. బెంగుళూరులో నీటి నిలువలను ఒడిసిపట్టుకునే పరిస్థితి లేక వలసపోయే దుస్థితి వచ్చింది. చిన్న వరదలు వచ్చినా ముంబయ్, చెన్నై వరదల మయమైపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యం నియంత్రించని కారణంగా పార్లమెంట్ నుంచి పాఠశాలల వరకు సెలవులు ప్రకటించుకోవలసిన పరిస్థితి వచ్చింది.

దేశంలోని మెట్రోపాలిటన్ సిటీలు నివసించడానికి యోగ్యం కాని నగరాలుగా మారుతున్నాయి. అలాంటి ఉపద్రవాల నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే హైదరాబాద్ నగరం కూడా వాటి జాబితాలో చేరుతుంది.

రాజధాని నగర అభివృద్ధిలో హైడ్రా భాగస్వామి అవుతుంది. అన్ని శాఖల సమన్వయంతో హైడ్రా అనేక పనులు చేస్తుంది. వర్షాలొస్తే, వరదలొస్తే కాలనీలకు కాలనీలే నీళ్లల్లో మునిగిపోతున్నాయి. చిన్న గాలొస్తే చెట్లు విరిగి పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నీళ్లను తొలగించడానికి, కరెంట్ పోతే పునరుద్ధరించడానికి, వరదలు వస్తే చిక్కుకున్న వారిని రక్షించుకోవడానికి హైడ్రా పనిచేస్తుంది.

మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరంపై ప్రజలే అప్రమత్తం కావాలి. చెరువులు, నాలాల్లో ప్రవహించాల్సిన నీరు ఇళ్లల్లో పారుతుంటే వాటిని కాపాడుకోవలసిన అవసరం లేదా? మూసీలో బతకాలని ఏ పేదవారైనా అనుకుంటారా. నగరంలో 491 చెరువులు, పెద్ద పెద్ద నాలాలు కబ్జాలకు గురయ్యాయి. ఎవరైతే మూసీ ఆక్రమణలను ప్రోత్సహించారో, ఎవరైతే నాలాలను ఆక్రమించారో వారే హైడ్రా అంటే భయపడుతున్నారు.

తొందరలోనే మూసీ పరీవాహక ప్రాంత ప్రజల దగ్గరకు ప్రజా ప్రతినిధులు, అధికారులను పంపించి వారితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయిస్తా. వారి జీవితాలకు మంచి వెలుగు ఇవ్వాలని అనుకుంటున్నా. కావాలంటే వారందరికీ మరో ప్రాంతంలో ఇళ్ల పట్టాలిస్తాం. మూసీ మురికికూపంలో ఎందుకు బతకాలి. ప్రభుత్వ భూములున్న చోట వారికి అపార్ట్ మెంట్లు కట్టి ఇళ్లిస్తాం. ఆ కుటుంబాలు గౌరవంగా బతకడానికి ఏర్పాటు చేస్తాం" అని ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా , హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దాడులు ఆపండి..మీకు నేను సాయం చేస్తా: ట్రంప్

భారత్ పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపాలని కోరారు. అంతేకాదు దాయాదుల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకోవాడాని తాను సహాయం చేస్తానని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ ప్రభావంపహల్గాం దాడులకు ప్రతీకారంగా పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ బుధవారం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేసిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు దేశాధినేతలు, రాయబారులు స్పందించారు. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని భారత్, పాకిస్థాన్?లను కోరారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా తాజాగా స్పందించారు.

ఓవల్ ఆఫీస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, భారత్–పాకిస్థాన్‌లు

ఒకరిపైఒకరు దాడులు చేయడం ఆపాలని కోరారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు ట్రంప్ ఓ ఆఫర్ కూడా ఇచ్చారు. ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలు పరిష్కరించుకోవడానికి తాను సహాయం చేస్తానని పేర్కొన్నారు.'భారత్, పాకిస్థాన్?ల మధ్య పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. ఆ రెండు దేశాల గురించి నాకు చాలా తెలుసు. ఆ రెండు దేశాలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. కనుక ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని, పరస్పర దాడులు ఆపేయాలని ఆ రెండు దేశాలను కోరుకుంటున్నాను. వారు అనుకుంటే ఇప్పుడే ఆ పని చేసేయగలరు. కానీ ఆ రెండు దేశాలు కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. అమెరికాతో భారత్, పాకిస్థాన్?లకు మంచి సంబంధాల ఉన్న దృష్ట్యా వారికి సహాయం చేయాల్సి వస్తే నేను అందుబాటులో ఉంటాను. ఏ సాయమైనా చేస్తాను.'పహల్గాం ఉగ్రదాడికి బదులుగా పాక్, పీఓకేల్లోని 9 ఉగ్రస్థావరాలపై ఇండయన్ ఆర్మీ దాడులు చేసింది. ఈ ఆపరేషన్?లో సుమారు 70 మందికి పైగానే ఉగ్రవాదులు చనిపోయినట్లు సమాచారం. అయితే భారత్ జరిపిన దాడుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, 46 మందికి గాయాలయ్యాయని పాకిస్థాన్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ (%×ూూ=%) డైరెక్టర్ జనరల్ ప్రకటించడం గమనార్హం. ఇక భారత దాడుల తరువాత సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్వోసీ) వెంట పాక్ బలగాలు కాల్పుల ఒప్పందాన్ని ఉల్లంఘించి కాల్పులకు తెగబడ్డాయి. దీంతో 15 మంది భారత పౌరులు మృతి చెందగా, ఒక జవాను అమరుడయ్యాడు. 43 మంది పౌరులు తీవ్రంగా గాయపడ్డారు. దీనితో రంగంలోనికి దిగిన భారత్ బలగాలు, పాక్? దాడులను తిప్పికొడుతున్నాయి.

## పెళ్లి రోజు వేళ సుప్రభాత సేవ






### శ్రీ సీతారామ చంద్ర స్వామిని దర్శించుకున్న పొంగులేటి దంపతులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 8 (ప్రజాబలం)** భద్రాచలం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి – మాధురి దంపతులు భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామిని గురువారం దర్శించుకున్నారు. పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో స్వామివారి సుప్రభాత సేవకు హాజరయ్యారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి గోత్ర నామాలతో పూజలు చేశారు అనంతరం మంత్రి పొంగులేటి దంపతులు ఐటీసీ గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పోతిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాబలం

09 మే 2025 శుక్రవారం

# కీలుబొమ్మలుగా దర్యాప్తు సంస్థలు

విధి నిర్వహణలో దర్యాప్తు సంస్థల పాత్ర తరచూ వివాదాస్పదమవుతోంది. బాధ్యతాయుతంగా దర్యాప్తు చేపట్టి, నేరాలకు ముకుతాడు వేయడంలో కీలకపాత్ర పోషించవలసిన దర్యాప్తు సంస్థలు అధికారంలో ఉన్నవారికి కొమ్ము కాస్తున్నాయని, పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నాయని తరచూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విపక్ష పార్టీలు ఈ రకమైన ఆరోపణలు చేయడాన్ని అర్థం చేసుకోవచ్చు కానీ, ప్రజాస్వామికవాదులు, న్యాయస్థానాలు సైతం దర్యాప్తు సంస్థల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేయడం గమనించవలసిన విషయం. ఒకప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)పై మాత్రమే ఆరోపణలు ఉండేవి. కానీ, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ (ఐటి) వంటి సంస్థలకు కూడా ఈ మకిలి అంటింది. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపునకు ఈ రెండూ కేంద్రం చేతిలో పావులుగా మారాయంటూ విమర్శలు రావడం పరిపాటిగా మారింది. తాజాగా చత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ కేసు విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వ్యవహార శైలిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. 'మూడు చార్జిషీట్లు దాఖలయ్యాయి. మీరు నిందితుడిని కస్టడీలో ఉంచి శిక్షిస్తున్నారు. విచారణ ప్రక్రియనే శిక్షగా మార్చారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సరైన ఆధారాలు సేకరించకుండా కొందరు వ్యక్తులపై అభియోగాలు మోపుతున్న తీరును విమర్శిస్తూ, ఎప్పుడూ ఇదే తీరంటూ ఈసడించింది. ఆమాటకొస్తే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను న్యాయస్థానాలు తప్పుపట్టడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులోనూ ఓ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇడిని తీవ్రస్థాయిలో మందలించింది. 'ఏ వ్యక్తి స్వేచ్ఛనూ హరించకూడదు. వ్యక్తి స్వేచ్ఛ అనేది ఒక నియమమే. దాన్ని కోల్పోవడమనేది మినహాయింపుగానే ఉండాలి. ఆ స్వేచ్ఛపై నియంత్రణ విధిస్తే అది చట్టబద్ధంగానే జరగాలి. బెయిలివ్వడానికి మనీలాండరింగ్ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం రెండు షరతులు ఉన్నాయి. అంతమాత్రాన వ్యక్తి స్వేచ్ఛను హరించడమే ప్రమాణమని ఆ నిబంధన ఎక్కడా చెప్పలేదు' అని చీవాట్లు పెట్టింది. వ్యక్తులను అరెస్టు చేయడానికి, రోజుల తరబడి కస్టడీలో ఉంచడానికి మనీలాండరింగ్ చట్టం ఇడికి ఒక ఆయుధంగా మారిందనేది సర్వత్రా వినిపిస్తున్న విమర్శ. నిందితులను జైలుకు పరిమితం చేసేందుకు ఈ చట్టం ఉపయోగపడుతోందన్నది పలువురి అభియోగం. ఈ చట్టం కింద నమోదైన కేసులు ఎక్కువ కాలం పెండింగులో ఉంటున్న మాట వాస్తవమేనంటూ ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరే స్వయంగా అంగీకరించడం చట్టం అమలులోని లొసుగులను బహిర్గతం చేస్తోంది. మామూలు నేరాల్లో ఎవరిపైనైనా కేసు నమోదు చేస్తే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి, దాన్ని సదరు వ్యక్తికి అందజేయడం తప్పనిసరి. ఇడి కేసుల్లో ఇలా ఇసిఐఆర్‌ను విడుదల చేస్తారు. కానీ దాన్ని నిందితులకు తప్పనిసరిగా ఇవ్వాలన్న నిబంధన మనీలాండరింగ్ చట్టంలో లేదు. పైగా ఈ చట్టం కింద ఇడి అధికారులు ఎవరికైనా సమన్లు పంపి విచారించే అధికారం ఉంటుంది. తాను సాక్షినో, ముద్దాయినో సదరు వ్యక్తికి తెలియదు. ఇలా ఇడి అధికారులకు అపరిమితమైన అధికారాలు కట్టబెట్టిన మనీలాండరింగ్ చట్టంవల్ల నిందితులకు బెయిల్ దొరకడం దుర్లభమవుతోందనే విషయం ఇప్పటికే అనేక కేసులలో రుజువైంది కూడా. ఈ చట్టంపై వెల్లువెత్తుతున్న విమర్శలను, దాఖలవుతున్న పిటిషన్లను గమనించిన సర్వోన్నత న్యాయస్థానం 2022లో ఈ చట్టం కింద ఇడికి తాను స్వయంగా దాఖలు పరచిన అధికారాలను పునస్సమీక్షించేందుకు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం తాజా పరిణామం. ఇరవైరెండేళ్ల క్రితం రూపొందిన ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ చట్టం (పిఎంఎల్ఎ)2005 జూలైనుంచి అమలులోకి వచ్చింది. అయినా తొలినాళ్లలో ఈ చట్టం అంత ప్రభావవంతంగా అమలు కాలేదు. పిఎంఎల్ఎ కింద తొలి చార్జిషీటు 2012 లో దాఖలైందంటే దర్యాప్తు సంస్థ పనితీరు ఎంత నత్తనడకగా ఉండేదో అర్థం అవుతుంది. అయితే, 2014లో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డాక, ఇడి దూకుడు పెరిగింది. వరుస కేసుల నమోదుతో ఆర్థిక నేరగాళ్ల గుండెల్లో గుబులు పుట్టించింది. అయితే, ఈ దూకుడు వెనక అప్పటి కేంద్రంలోని పెద్దల హస్తం ఉందనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ చట్టంలో లోటుపాట్లను సవరించేందుకు సుప్రీంకోర్టు నడుం బిగించడంతో ఇకపై నిందితులకు ఊరట లభిస్తుందని భావించవచ్చు. మరోవైపు, ఆర్థిక చట్టాల అమలులోనూ, ఆర్థికపరమైన నేరాలను అరికట్టడంలోనూ కీలకపాత్ర వహించే ఇడి ఇకనైనా స్వతంత్రంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారిందనే అపప్రథను తొలగించుకోవాలంటే, ముందుగా రాజకీయ నేతల ఉచ్చులోంచి బయటపడాలి. నేతల ఒత్తిళ్ళకు లొంగకుండా పనిచేసి తన చిత్తశుద్ధిని

# ఓల్డ్ బస్తీలో...మిస్ వరల్డ్ ప్రతినిధుల హెరిటేజ్ వాక్

## చార్మినార్, లాడ్ బజార్ లకు గ్లోబల్ ఎక్స్పోజర్



**హైదరాబాద్ 08, మే 2025:** హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ ఈవెంట్ తో చార్మినార్, లాడ్ బజార్ లకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కనుంది.

మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్ , లాడ్ బజార్ లలో హైదరాబాద్ తో పాటు చార్మినార్ , లాడ్ బజార్ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే.... ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను తిలకిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేశారు. చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.

లాడ్ బజార్ ప్రత్యేకత

నిజాం పాలనలో వెలసినలాడ్ బజార్ కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం సుప్రసిద్ధం. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడి ప్రత్యేకత. ప్రతి పెళ్లి సీజన్లో ఇది జనాల ఆకర్షణకేంద్రం. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి. హస్తకళల హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్తశిల్ప వస్తువులు ఇక్కడ లభిస్తాయి. ఇత్తార్ (సువాసనలు), ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా ఉంది. ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక సువాసనలు ప్రతి ఒక్కరినీ ముగ్ధులను చేస్తాయి.

చార్మినార్ ప్రత్యేకత

1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో-ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్" గా ఉంది. మినార్ల పై నుంచి పాత నగరం, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ప్రతిపాదించబడింది. ఇది నిజాం కాలం నుంచి నేటి వరకు హైదరాబాద్ ఐకాన్ గా ఉంది.

## ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం:

# మంత్రి శ్రీధర్ బాబు



యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు 'ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం' కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ (%ఱజూ ఱూచీ%) యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రి సమక్షంలో దీనికి సంబంధించి హైదరాబాద్ జెఎన్ టియు %-% టీసీఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. 'సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం. దీనిని అర్థం చేసుకున్నందునే శిక్షణ పైన దృష్టి సారించాం. చదువు పూర్తి చేసే సమయానికి ప్రతి ఒక్కరికీ ఏదో ఒక అంశంలో నైపుణ్యం పెంచగలిగితే ఉద్యోగాలు ఇవ్వడం కోసం కంపెనీలు వాటికవే పరుగెత్తుకుంటూ వస్తాయి. టీసీఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల(20 వారాల)కు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. ఆ సంస్థతో ఎంప్యానెల్ అయిన మూడు వేలకు పైగా కంపెనీలు వీరిలో ప్రతిభావంతులను ఎంపిక చేసుకుని ఉద్యోగాలు కల్పిస్తాయి. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్ టియూ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం. గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 44.3% %ఱఅ 2023శీ% 42.6% కు పడిపోయింది'. తెలంగాణాలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్ టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యుయస్పిసి, జాక్టో నేతలకు విముక్తి.

## 2020 డిసెంబర్ 29 మహాధర్నా సందర్భంగా గత ప్రభుత్వం పెట్టిన కేసును కొట్టివేసిన న్యాయస్థానం.

ఆరోపణలు నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున ఉపాధ్యాయ సంఘాల నాయకులు చావ రవి, టి లింగారెడ్డి, జి సదానందం గౌడ్ లను నిర్దోషులుగా ప్రకటించిన సికిందరాబాద్ సిటీ సివిల్ కోర్టు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) సంయుక్త ఆధ్వర్యంలో పిఆర్సీ, బదిలీలు, ప్రమోషన్ల సాధన కోసం 2020 డిసెంబర్ 29 న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో మహా ధర్నా నిర్వహించారు. ఆ సందర్భంగా పోలీసులు అనుమతించిన సంఖ్యకంటే అదనంగా ఉపాధ్యాయులను సమీకరించారని, కోవిడ్ ప్రోటోకాల్స్ అతిక్రమించారని ఆరోపిస్తూ యుయస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, టి లింగారెడ్డి, జాక్టో చైర్మన్ జి సదానందం గౌడ్ ల పై గాంధీనగర్ పోలీస్ స్టేషన్లో %ఖీ×=% నెం. 421/2020 నమోదు చేసి, ఐపిసి సెక్షన్లు 269, 290, 341 %తీ/ష% 34, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 21/76 క్రింద 2021 ఏప్రిల్ 1న సికిందరాబాద్ సిటీ కోర్టులో కేసు రిజిస్టర్ చేయబడింది. 2021 జులై 22న తొలి హియరింగ్ తో ప్రారంభమైన విచారణ 39 వాయిదాలతో కొనసాగి 2024 ఏప్రిల్ 22 న విచారణ ముగిసింది. ధర్నా కారణంగా ఆ ప్రాంతంలో అసౌకర్యం కలిగినట్లు పబ్లిక్ నుండి ఎలాంటి పిర్యాదు లేదు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. శాంతి భద్రతలకు భంగం కలగలేదు. అయినా తప్పుడు సాక్ష్యాలతో గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఉపాధ్యాయ నాయకుల పక్షాన న్యాయవాదులు జివిఎల్ మూర్తి, ఎం స్రవంతి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. సికిందరాబాద్ సిటీ సివిల్ కోర్టు 19 వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఎం అరుణ గారు మే 8 న తీర్పు వెలువరించారు. ఆపణలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనందున కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు.

ఉపాధ్యాయుల న్యాయమైన పోరాటానికి పెద్ద విజయం లభించింది. గత పాలకుల కక్ష సాధింపు చర్యలకు చెంపపెట్టుగా ఈ తీర్పు నిలిచిందని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ఎస్టియు ప్రధాన కార్యదర్శి జి సదానందం గౌడ్, డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి హర్షం వ్యక్తంచేశారు. న్యాయస్థానం తీర్పు కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎ వెంకట్(టిఎస్ యుటిఎఫ్), సిహెచ్ అనిల్ కుమార్(టిపిటిఎఫ్), కె కృష్ణుడు(బిసిటిఎ), బి కొండయ్య , ఎస్ మహేష్ ( ఎం ఎస్ టి ఎఫ్), బి సురేంద్ర, సింహాచలం, ఇస్తకార్ అహ్మద్, పోల్ రెడ్డి, రాజారావు, యాదయ్య, సైదులు, యాదగిరి, జయసింహారెడ్డి, నీరజ, జగన్నాథ శర్మ, రఘుపాల్ ఇంకా పలువురు జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో కోర్టుకు హాజరయ్యారు. తీర్పు వెలువడిన వెంటనే కేసు నుండి విముక్తి పొందిన నాయకులను అభినందించారు. న్యాయవాది స్రవంతి కి ధన్యవాదాలు తెలిపారు.

# ఫాసిజానికి, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా మే 9న సభలు, సెమినార్లను జయప్రదం చేయండి

1945 మే 9న హిట్లర్ ఫాసిజాన్ని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీల ఎర్రసైన్యం ఓడిరచింది. ఈ సందర్భంగా దేశ వ్యాపితంగా ఫాసిజానికి, సామ్రాజ్యవాద ధోరణులకు వ్యతిరేకంగా, శ్రామికవర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరుతూ దేశ వ్యాపితంగా సభలు, సెమినార్లు నిర్వహించాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మే 9న సభలు, సెమినార్లను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.పెట్టుబడిదారులు, పాలకవర్గాలు హిట్లర్ నాజీయిజాన్ని పొంచి పోషించాయి. భూగోళంలో కమ్యూనిజాన్ని లేకుండా చేస్తాడని ఆయనను ప్రోత్సహించి రష్యా, సోవియట్ యూనియన్ మీద దాడి చేయించడానికి పూనుకున్నాయి. స్టాలిన్ నాయకత్వాన కోట్లాది మంది సోవియట్ యూనియన్ ప్రజలు, సైన్యం తిరుగుబాటు చేసి ప్రాణాలర్పించారు. 30 లక్షల కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలొడ్డి, ఫాసిజాన్ని ఓడిరచి జర్మనీలోని బెర్లిన్ నగరానికి హిట్లర్‌ను తరిమికొట్టి అక్కడ ఎర్రజెండా ఎగురవేసారు. అందువల్ల నేటికీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలను సాగించాల్సిన అవసరం ఉన్నది. ఇటీవలనే ఏప్రిల్‌లో 91 కమ్యూనిస్టు పార్టీలు రష్యాలో సమావేశమై సామ్రాజ్యవాదం, ఫాసిజానికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో పోరాటాలు ముందుకు తీసుకెళ్లడానికి నిర్ణయించాయి. కార్మిక పోరాటాలు పెరుగుతున్న నేపథ్యంలో ఫాసిస్టు ధోరణులు వస్తున్నాయి. ఆనాడు సోవియట్‌లో విప్లవం విజయవంతమైన తర్వాత దాన్ని ఓడిరచడానికి ఫాసిజాన్ని ముందుకు తీసుకొచ్చారు. మన దేశంలో కూడా ఇలాంటి ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా శ్రామిక వర్గాన్ని, ప్రజలను చైతన్యం చేస్తూ, శ్రామికవర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేస్తున్నది.

# వియత్నాం విజయానికి స్ఫూర్తి...

ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. “మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు” అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... “శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం” అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని “మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్” అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. “అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని” అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద “ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని” రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించే టప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి “పిడికెడు మట్టిని” తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టు కున్నారని అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని” అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతంరం మొఘలులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే, దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు. ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్ధమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకు రావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని “మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా”, అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండే వాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు “బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్‌ఏ”లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న “రాంప్రసాద్” అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘలకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి “పీర్ ప్రసాద్” అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టు కోకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ్ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన “చేతక్” మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్ధం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్ది ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుదం దొరికింది. “ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని”, చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

## భారత వీరత్వానికి ప్రతీక

రాజస్థాన్‌లోని మెవార్ రాజ్య 13వ రాజు మహారాణా ప్రతాప్ 09 మే 1540న రాజపుత్ర కుటుంబానికి చెందిన ఉదయ్ సింగ్–జైనంత బాయి దంపతులకు జన్మించారు. చిన్నతనంలోనే యుద్ధ నైపుణ్యాలు, వినూత్న పోరాటాలు, గుర్రపు స్వారి, సాయుధ కత్తి సాహసాలు, రాజకీయాలు లాంటి అంశాల్లో శిక్షణ పొంది నిష్ణాతులు అయ్యారు. 1572లో తండ్రి ఉదయ్ సింగ్ మరణానంతరం మేవర్ 13వ రాజుగా బాధ్యతలు చేపట్టారు. 1567 – 68లో చిత్తోర్‌గఢ్ ముట్టడి అనంతరం మేవార్ ప్రాంత సారవంతమైన భూములు మొఘలుల వశం అయ్యాయి. ఆరావళి ప్రాంత అడవులతో కూడిన ప్రాంతం రాణా ప్రతాపుడి నియంత్రణలోనే ఉండేది. మొఘల్ చక్రవర్తి అక్బర్ మేవార్ నుంచి గుజరాత్‌కు స్థిరమైన శాశ్వత మార్గం నిర్మించాలని అనుకున్నాడు. అప్పటికీ రాజపూత్ రాజులు అక్బర్‌కు సామంత రోజులుగానే ఉండేవారు. అక్బర్‌కు సామంతరాజు ఉండడానికి మొదటి సారి నిరాకరించారు రాణా ప్రతాప్. ఈ విషయంలో రాణా ప్రతాప్‌కు అక్బర్‌కు మధ్య విభేదాలు పెరిగి హల్దీఘూటీ యుద్ధానికి దారి తీసింది. 18 జూన్ 1576న రెండు రాజ్యాల మధ్య యుద్ధం జరిగింది. అధిక సైన్యం కలిగిన మొఘలులు విజయం సాధించారు. మేవార్ సైన్యానికి భారీ నష్టాలు వచ్చాయి. యుద్ధ సమయంలో హల్దీఘూటీ వద్ద ఉన్న ఇరుకైన కనుమ దారి వద్ద రాణా ప్రతాప్ సైనిక దళాలు మోహరించడం, మొఘల్ సైన్యంతో 6 గంటలు యుద్ధం కొనసాగడం, మహారాణా గాయపడి కొండల్లో తప్పించుకోవడం జరిగింది. మహారాణా ప్రతాప్‌న, వారి కుటుంబ సభ్యులను కూడా పట్టుకోకపోవడంతో మొఘలుల విజయం నిరర్థకం అయ్యింది. అనంతరం ససైన్యంతో అజ్ఞాతం లోంచి బయటకు వచ్చి మేవార్ పశ్చిమ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోగలిగారు. 1582లో మొఘలుల నుంచి దావర్ వద్ద 36 సైనిక స్థావరాలను స్వాధీనం చేసుకొని తన కిరీటంలో మరో కలికితురాయిని చేర్చుకోగలిగారు. ఓటమి పొందినప్పటికీ, తిరిగి తన సైన్యాన్ని ఏర్పరచుకుకొని మళ్ళీ రాజ్య స్థాపన చేయుకోవడం జరిగింది. 1585లో అక్బర్ తన మకాంను లాహెూర్‌కు మార్చడంతో మేవార్ రాజ్యాన్ని కొంత వరకు విస్తరించుకొని చావంద్? అనబడే నూతన రాజధానిని నిర్మించాడు. 1597 జనవరి 19న చావంద్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన ప్రతాపుడు తన 56వ ఏట కన్ను మూసారు. రాణా ప్రతాప్ పెద్ద కుమారుడు అమర్ సింగ్ తర్వాత రాజయ్యాడు. ఒంటరిగా, మరే ఇతర రాజపుత్ర రాజ్యాల మద్దత్తు లేకుండా మొఘల్ సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్య ప్రతాపాలు, ఆత్మగౌరవం, విలువలతో కూడిన జీవితం తర్వాత వచ్చిన ఛత్రపతి శివాజీకి కూడా మార్గ నిర్దేశం చేయడం విశేషం.

## నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం ‘రైతుబిడ్డ’

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం ‘రైతుబిడ్డ’. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం దృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. ‘గూడవల్లి రామబ్రహ్మం... ‘దున్నే వాడిదే భూమి’, ‘జమీందారీ విధానాలు పోవాలి’ లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని ‘రైతుబిడ్డ’ కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి ‘రైతుబిడ్డ’కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ‘‘జమీన్ రైతు’ వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి’ టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న ‘రైతుబిడ్డ’ ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా ‘స్టే ఆర్డర్’ జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. ‘రైతుబిడ్డ’ చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ దంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం ‘రైతు బిడ్డ’ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి ‘రైతు బిడ్డ’ సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. ‘మాలపిల్ల’ సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు ‘రైతుబిడ్డ’తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930–32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు.

## ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్..

విజయవాడ, మే 8, తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోందిఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. ప్రస్తుతం 10 నెలల పాలన పూర్తి చేసింది. 11వ నెలలో అడుగు పెట్టింది. ప్రస్తుతం పాలనపై పట్టు సాధించింది. ఈ నెల నుంచి కీలక సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. మరోవైపు మిత్రపక్షాలకు సైతం రాజకీయంగా అవకాశం కల్పించి మరింత పట్టు సాధించాలని చూస్తోంది. జనసేనతో పాటు బిజెపికి అవకాశాలు కల్పించి ఆ రెండు పార్టీలు తమకు వెన్నుదన్నుగా నిలవాలని టిడిపి భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రూపొందిస్తోంది. తాజాగా మంత్రివర్గ విస్తరణలో జనసేనకు ఒక మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం చాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేనకు మూడు మంత్రి పదవులు ఇచ్చింది. తాజాగా నాగబాబుకు అవకాశం ఇవ్వడం ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జఠిలంగా మారింది.2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.

## సురేపల్లి సుజాతను అరెస్టు చేయాలి

కరీంనగర్ ఆపరేషన్ సిందూర్ పై అనుచిత పోస్ట్ పెట్టిన శతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేపల్లి సుజాతను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అధికారులకు బీజేపీ నేతలు పిర్యాదు చేసారు. దేశ భద్రతను, ఆర్మీనీ కించపరుస్తూ సోషల్ మీడియాలో సురేపల్లి సుజాత పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఆమెను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని బీజేపీ మహిళ నేతల ఆందోళన. శతవాహన యూనివర్సిటీ ముందు దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ..

## నియోజకవర్గాల్లో నేతలను నిలబెట్టుకోవడం ఎలా..

విజయవాడ, మే 8, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు క్యాడర్ ను రక్షించుకోవడం కంటే లీడర్లను కాపాడుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గత ప్రభుత్వ హయాంలో తాను అనుసరించిన పద్ధతులు ఇప్పుడు తనకే బెడిసి కొడతాయని ఊహించలేదు. వైసీపీ అధికారంలో ఉండగా కన్నూమిన్నూ కానరాకుండా అక్రమ కేసులు బనాయించారు. కోడెల శివప్రసాద్ మరణం నుంచి అన్ని రకాలుగా జగన్ పార్టీ నేతలను ఇబ్బంది పెట్టారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమతో పాటు చంద్రబాబు నాయుడును కూడా అరెస్ట్ చేసి జైలులో పడేశారు. అప్పట్లో ఆ కాసేపు ఆనందం అనుభవించినా దాని ఫలితం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పష్టంగా తెలుస్తుండటంతో కొంత ఇబ్బంది పడుతున్నారు. కీలక నేతలందరిపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఇప్పటికే వల్లభనేని వంశీని అరెస్ట్ చేశారు. పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, జోగి రమేష్ లు అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. ఇంకా లైన్ లో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. వీరితో పాటు క్యూలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్ది రెడ్డి మిధున్ రెడ్డి తో పాటు ఆర్కే రోజా, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఇలా వరసగా నేతలపై కేసులు నమోదవుతున్నాయి. కాకాణి గోవర్థన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిలు అయితే పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారు. మద్యం కేసులో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి మెడపై కత్తి వేలాడుతుంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూ ఆక్రమణ కేసులు నమోదువుతున్నాయి. పేర్ని నానిపై కేసు నమోదయినా ఆయన జైలుకు వెళ్లకుండా ముందస్తు బెయిల్ తెచ్చుకు?నారు. ఈ నేపథ్యంలో మిగిలిన నేతలు చాలా వరకూ మౌనంగానే ఉంటున్నారు. మరో నాలుగేళ్లు కూటమి ప్రభుత్వం కేసులను తట్టుకోవడం కష్టమని భావించి నియోజకవర్గాలకు దూరంగానే ఉంటున్నారు. వీరంతా హైదరాబాద్ లోనే ఎక్కువగా మకాం పెట్టారు. కొందరు బెంగళూరుకు వెళ్లి తమ వ్యాపారాలు చూసుకుంటున్నారు. ఇక సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతలపై కూడా భూకబ్జాల ఆరోపణలు రావడంతో ఎప్పుడైనా అదుపులోకి తీసుకునే అవకాశముందంటున్నారు. అయితే కొన్ని కేసుల్లో సజ్జల ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఇంకా గత వైసీపీ ప్రభుత్వంలో రెచ్చిపోయిన వారిని ఎవరినీ వదలకుండా కేసులు పెడుతుండటంతో ఆ ప్రభావం మామూలు నేతలపై కూడా పడింది. . ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నా నేతలు అందుబాటులో ఉండటం లేదు. క్యాడర్ కు సరైన డైరెక్షన్ చేసేవారు కూడా నియోజకవర్గంలో కరువయ్యారు. దీంతో వైసీపీ కీలకమైన నియోజకవర్గాల్లోనూ బలహీనంగా మారింది. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు నష్టపోయినా వారిని ఓదార్చేందుకు ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ పెద్దగా రియాక్ట్ కాకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వైసీపీ మరింతగా వీక్ అవుతుంది. ఈ పరిస్థితుల్లో తాను బయటకు వస్తే తప్ప నేతలు సెట్ అయ్యే పరిస్థితి లేదు. కానీ తాను జిల్లాల పర్యటన చేసేందుకు ఇంకా జగన్ సమయం తీసుకుంటున్నారు. దీంతో నేతలను దారిలో పెట్టడం జగన్ కు పెద్ద టాస్క్ గా మారింది. మరి చివరకు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

## 2027లో పాదయాత్ర చేస్తా : వైఎస్ జగన్

విజయవాడ 2027లో తాను మళ్లీ పాదయాత్ర చేస్తానని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తెలిపారు. పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, లోక్సభ నియోజకవర్గాల పర్యవేక్షకుల భేటీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకొచ్చే అవకాశం లేదు. వచ్చే ఏడాది పార్టీ ప్లీనరీని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్నాం. ప్లీనరీలోనే పాదయాత్రతో పాటు పార్టీ రాజకీయ వ్యూహ నిర్ణయాలను ప్రకటిస్తాం” అని జగన్ పేర్కొన్నారు.

# అమ్మో.. చిరుత

కర్నూలు, మే 8, నంద్యాల జిల్లాలోని నల్లమల్ల ఫారెస్ట్ సమీపంలోని ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పశువులపై పెద్ద పులులు, చిరుతల దాడులతో రైతులు విలవిలలాడుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఆవులు మృత్యువాత పడడంతో.. పొలాల వద్ద పశువులు ఉన్న రైతులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి క్రూరమృగం వచ్చి దాడి చేస్తుందోననే భయంలో బతుకుతున్నారు. వెలుగోడు పట్టణ శివారులోని ప్రజలు వరుస పెద్దపులి దాడులతో బెంబేలెత్తుతున్నారు. తెల్లవారుజామున ఓ ఆవుల మందపై దాడి చేసిన పెద్దపులి లేగదూడను చంపగా..మంగళవారం తెల్లవారుజామున మద్రాస్ కాల్వ సమీపంలో ఆవుల మందపై దాడి చేసి అదే రైతుకు చెందిన మరో దూడను చంపితింది.వరుసగా రెండు రోజులు సేవానాయక్ అనే ఒకే రైతుకు చెందిన ఆవుల మందపై పెద్ద పులి దాడి చేయడం స్థానిక రైతులను కలవరపెడుతోంది. అయితే తన పొలం వద్ద కట్టేసిన పశువులపై సోమవారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేసింది. ఈ పులి దాడిలో ఒక ఆవు చనిపోయింది. అయితే ఆ ప్రాంతాంలో పెద్దపులి సంచరిస్తోందని గ్రహించిన రైతులు తమ పశువులను మరో ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వేరే రైతు పొలంలో వాటినికి కట్టేశారు. అయితే ప్లేస్ మారుస్తే పులి రాదనుకున్నారు. కానీ మంగళవారం తెల్లవారుజామున అక్కడికి కూడా వచ్చిన పులి అదే రైతుకు చెందిన ఆవుల మందపై దాడి చేసి మరో లేగదూడను చంపేసింది. పులిని చూసి రైతులు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి పారిపోయింది. అయితే పులి దాడి చేస్తున్న సమయంలో చూసిన రైతులు దాన్ని తమ సెల్‌ఫోన్లలో రికార్డ్ చేశారు.ఇదే విషయంపై స్థానిక రైతులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పులుల, చిరుతల భారీ నుంచి తమను రక్షించాలని వేడుకుంటున్నారు. ఇక చిరుత, పెద్దపులి సంచారంతో అప్రమత్తమైన అధికారులు, స్థానిక రైతులు ఎవరూ ఒంటరిగా బయటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఉండకూడదని.. గుంపులుగానే ప్రజలు భయటకెళ్లాలని సూచించారు.

# జూన్ నుంచి కొత్త రేషన్ కార్డులు

విజయవాడ, మే 8 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తకార్డులు, ఉన్న కార్డుల్లో మార్పులు చేర్పులపై కదలిక మొదలైంది. నూతన రైస్ కార్డుల జారీ, మార్పులు చేర్పులకు సంబందించి మొత్తం ఆరు రకాల సేవలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయి. ఈ మేరకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన జారీ చేశారు.కొత్త రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం ఇలా ఆరు రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. వారం రోజుల తుదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల వల్ల నూతన కార్డుల జారీని నిలిపేశారని చెప్పారు.

ఆ తర్వాత ఈకేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల కారణంగా కొత్త కార్డుల జారీ ఆలస్యమైందన్నారు. ఇప్పటి వరకు 94.4 శాతం మేర ఈకేవైసీ ప్రక్రియ పూర్తైంది. అందుకే నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించామన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలకు, 80 సంవత్సరాలు పైబడిన వారికి ఈకేవైసీ చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించామని వివరించారు. దీని వల్ల దాదాపు 6,45,765 మంది దూరంగా ఉన్నారని తెలిపారు.

అదే విధంగా ఇప్పటికే 3,94,08,070 మంది తమ రైస్ కార్డులో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్‌తో స్మార్టు రైస్ కార్డులు జారీ చేస్తారు.

ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలన్నీ ఉంటాయి. ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయి. డేటా బేస్‌కి ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్‌లో ఆటోమేటిక్‌గా అప్డేట్ అవుతుంది.

## ఉపాధి హామీపై తెలుగు రాష్ట్రాలు కీలక నిర్ణయాలు

విజయవాడ, మే 8 ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం శ్రామికుల పరిహారం, సిబ్బంది వేతనాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ఏపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రామికులు పనిప్రదేశాల్లో చనిపోతే వారికి చెల్లించే ఎక్స్ గ్రేషియాను రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచింది. ఈ మేరకు ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

పని ప్రదేశాల్లో గాయపడి శాశ్వత వైకల్యం చెందితే పరిహారాన్ని రూ.1 లక్షకు పెంచారు. గాయపడటం ద్వారా పూర్తిగా మంచానపడితే రూ.2 లక్షల పరిహారం అందిస్తారు. పని ప్రదేశాల్లో 'ఆరేళ్ల లోపు పిల్లలు గాయపడి వికలాంగులైతే పరిహారం రూ. లక్షకు పెంచుతూ సవరణ జీవో జారీ చేశారు.తెలంగాణలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి పెండింగ్ లో ఉన్న వేతనాలపై ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలతో సహా మొత్తం 3,200 మందికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు రూ.62 కోట్లు విడుదల చేసింది. ఈ నిధుల ద్వారా పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించనున్నారు.నాలుగు నెలలకు ఇబ్బందులు పడుతున్న సిబ్బందికి వేతనాలు చెల్లింపు ఊరటనిచ్చింది. ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేయాలంటే సిబ్బందికి సకాలంలో వేతనాల చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని గత కొద్ది రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది నిరసనకు దిగారు. దీనిపై స్పందించిన తెలంగాణ సర్కార్ ఇవాళ నాలుగు నెలల పెండింగ్ బకాయిలను విడుదల చేసింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలోనే విజిలెన్స్ కమిటీలు ఉన్నాయి. తొలిసారి గ్రామస్థాయిలో ఈ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు ఉత్తర్వులు జారీచేశారుఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ నివేదికలపై సమీక్ష జరిపి అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఉపాధి పనుల్లో పలుచోట్ల నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరం పనిదినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలుచేసేందుకు గ్రామస్థాయి నిఘా కమిటీల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఒక్కో గ్రామస్థాయి కమిటీలో 5గురు చొప్పున ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. పొరుగు గ్రామాల్లోని వారినే ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తారు. ఈ కమిటీలు వారానికి ఒకసారి ఉపాధి హామీ పనులను పరిశీలించి, పనుల మంజూరు, కూలీల హాజరు, చెల్లింపులపై ఆరా తీస్తారు. ఈ వివరాలను మండల పరిషత్ అధికారులకు పంపిస్తారు. మండల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతారు. అవకతవకలు జరిగితే కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు.

# లోకేష్ కు కీలక బాధ్యతలు

కడప, మే 8, మహానాడులోకీలక నిర్ణయం తీసుకొని ఉన్నారా? నారా లోకేష్ కు పట్టాభిషేకం చేయనున్నారా? పార్టీ పగ్గాలు అందించనున్నారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఈనెల 27, 28,29 తేదీల్లో కడప లో మహానాడు జరగనుంది. సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయంతో దూకుడు మీద ఉన్న టిడిపి.. పార్టీ పండుగను ఘనంగా జరుపుకోవాలని భావిస్తోంది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో మహానాడు వేదికలు చాలా అయ్యాయి. కానీ తొలిసారిగా జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లాలో నిర్వహిస్తున్నారు. దీంతో మహానాడు పై చాలా రకాల అంచనాలు ఉన్నాయి. చంద్రబాబు 75వ వసంతంలోకి రావడంతో పార్టీ పగ్గాలు లోకేష్ కు అందించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.కూటమి ప్రభుత్వంతో పాటు టిడిపిలో నారా లోకేష్ నుప్రమోట్ చేయాలన్న డిమాండ్ ప్రధానంగా వినిపిస్తోంది. మొన్న ఆ మధ్యన లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని పార్టీ శ్రేణులు కోరాయి. దీనిపై జనసేన నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. రెండు పార్టీల మధ్య గందరగోళం నడిచింది. ఈ తరుణంలో ఇరు పార్టీల నాయకత్వాలు ప్రత్యేక ప్రకటనలు చేశాయి. ఇకనుంచి బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ శ్రేణులను ఆదేశించాయి. దీంతో డిప్యూటీ సీఎం అనే అంశము మరుగున పడింది. ఈ తరుణంలోనే లోకేష్ కు తెలుగుదేశం పార్టీలో పదోన్నతి కల్పించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది.ప్రస్తుతం చంద్రబాబు( జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారు. రాష్ట్రానికి అధ్యక్షుడిగా వేరే నేత కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు లోకేష్ కు పదోన్నతి కల్పించాలంటే పార్టీ జాతీయాధ్యక్షుడిగా ప్రకటించాల్సి ఉంటుంది. లేకుంటే వర్కింగ్ ప్రెసిడెంట్ హోదా కల్పించాల్సి ఉంటుంది. కానీ మెజారిటీ టిడిపి శ్రేణులు మాత్రం లోకేష్ కు ఏకంగా పార్టీ పగ్గాలు అప్పగించాలని కోరుతున్నాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంటే.. పదోన్నతి కింద రాదని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. అందుకే ఏకంగా అధ్యక్ష పదవి ఇచ్చి.. చంద్రబాబు గౌరవ అధ్యక్ష పదవిలో కొనసాగాలన్న సూచనలు వస్తున్నాయి. లోకేష్ ను ప్రమోట్ చెయ్యడానికి ఇదే మంచి సమయమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.కడపలో మహానాడుకు సంబంధించి ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. పార్టీ విధానపరమైన నిర్ణయాలకు వేదికగా నిలుస్తూ వస్తోంది మహానాడు. మూడు రోజులపాటు పలు తీర్మానాలు చేయనున్నారు. మహానాడు వేదికగా చర్చించనున్నారు. అందులో భాగంగా లోకేష్ భవిష్యత్తు విషయంలో ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. లోకేష్ సైతం తనకు తాను ప్రూవ్ చేసుకున్నారు. ఓడిపోయిన చోటే అత్యధిక మెజారిటీతో గెలిచారు. కూటమి ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తున్నారు. అందుకే ముందుగా పార్టీలో పదోన్నతి కల్పిస్తే.. ప్రభుత్వంలో సైతం తన ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

## ల్యాంగ్ మైన్ పేలుడులో ముగ్గురు పోలీసులు మృతి

ములుగు వాజేడు – పేరూరు అడవుల్లో ముగ్గురు పోలీసులు మృతి చెందారు. పోలీసులను టార్గెట్ చేసి మావోయిస్టులు ల్యాండ్ మైన్ పేల్చారు. రోటీన్ కూంబింగ్ చేస్తున్న పోలీసుల పైకి ల్యాండ్ మైన్ బ్లాస్ట్ చేసారు. ఒక్కసారిగా పోలీసులపై కాల్పులు జరిపి ఐఈడీ పేల్చివేసారు. ఘటనలో రొటీన్ కూంబింగ్ కి వెళ్ళిన ముగ్గురు స్పెషల్ పార్టీ పోలీసులు మృతి చెందారు. ముగ్గురికి గాయాలు అయ్యాయి. ముందుగా ల్యాండ్ మైన్ పేల్చిన తరువాత తీవ్రంగా కాల్పులు జరిపారు మావోయిస్టులు. గాయపడ్డ పోలీసులను హాస్పిటల్ తరలించారు.

# మే 20నుంచి మున్సిపల్ ఉద్యోగుల సమ్మె

తిరుపతి, మే 8, ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు నోటీసులు ఇచ్చారు. కనీస వేతనం రూ.26 వేలు సహా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు మంగళవారం పురపాలక శాఖ అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మరోవైపు గతేడాది కూడా ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. అయితే మంత్రులతో జరిపిన చర్చలు సఫలం కావటంతో అప్పట్లో సమ్మె విరమించారు.ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధమయ్యారు. మే 20వ తేదీ నుంచి ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ శాఖ అదనపు డైరెక్టర్ మురళీకృష్ణ గౌడ్‌కు మున్సిపల్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమ్మె నోటీసులు ఇచ్చారు. కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచడంతో పాటుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు .ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో మే 20 నుంచి సమ్మె చేయనున్నట్లు ప్రకటించారు.మరోవైపు 2024లోనూ ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. సమాన పనికి సమాన వేతనం సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ అప్పట్లో సమ్మె బాట పట్టారు. అనంతరం ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావటంతో సమ్మె విరమించారు. కార్మికుల కొన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు అప్పటి వైసీపీ సర్కారు అంగీకరించింది. రూ.15వేల జీతంతో పాటుగా హెల్త్ అలవెన్స్ రూ.6 వేలు కలిపి 21 వేలు ఇచ్చేందుకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది.అలాగే జీతం పెంపుదల సమయంలో కనీస వేతనాన్ని 21 వేలుగా పరిగణిస్తామని హామీ ఇచ్చింది. ఇక సమ్మెకాలంలో జీతం, కేసుల ఉపసంహరణకు అప్పట్లో ప్రభుత్వం అంగీకరించింది. అలాగే మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తూ చనిపోతే అందించే పరిహారం మొత్తాన్ని కూడా రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు పెంచుతామని హామీ ఇస్తారు. దీంతో అప్పట్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను విరమించుకున్నారు.అయితే తాజాగా మరోసారి మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వటం ప్రాధాన్యం సంతరించుకుంది. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్‌తో పాటుగా పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ కార్మికుల సంఘం నోటీసులు ఇచ్చింది. మరోవైపు మున్సిపల్ కార్మికులతో చర్చలు జరిపే ఆలోచనలో పురపాలక శాఖ అధికారులు ఉన్నారు. సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు

# విజయవాడలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

విజయవాడ, మే 8,విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ కోసం సలహా సంస్థల నుంచి దరఖాస్తులు కోరింది. గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుందని భావిస్తున్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మరో ముందడుగు వేసింది. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16పై రద్దీగా ఉండే ప్రాంతంలో.. డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌కు సంబంధించి డీపీఆర్ తయారు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సలహా సంస్థల నుంచి కోరింది. నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కలిసి ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ నెల 14 వరకు బిడ్లు దాఖలు చేయడానికి గడువు ఇచ్చారు.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లు తెరుస్తారు. మెట్రో రైలు ప్రాజెక్టు కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి కూడా టెండర్ పిలిచారు.విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టులో భాగంగా మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో రైలు మార్గాన్ని నిర్మించనుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదం కోసం పంపించారు. మొదటి కారిడార్ గన్నవరం నుండి పీఎన్‌బీఎస్ వరకు, రెండవ కారిడార్ పెనమలూరు నుండి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. ఈ మేరకు విజయవాడలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి జాతీయ రహదారుల సంస్థ మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. ఇదే మార్గంలో రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు మెట్రో రైలు కూడా వెళ్లనుంది. అయితే దీని కోసం రెండు వేర్వేరు బ్రిడ్జిలు నిర్మిస్తే ఎక్కువ ఖర్చు అవుతుందని.. ఉమ్మడిగా 4.7 కి.మీ పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు పైన మెట్రో రైలుకు, కింద వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు అంటున్నారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి అయ్యే ఖర్చులను భరిస్తాయి. ఈ డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ డీపీఆర్ తయారీ కోసం బిడ్లను ఆహ్వానించారు.. ఈమేరకు ఎంపికైన సలహా సంస్థ డీపీఆర్ తయారు చేస్తుంది. ఒఖఓఖీఅఒ కార్యకలాపాల కోసం జనరల్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయడానికి టెండర్ పిలిచారు. ఎంపికైన సలహా సంస్థ నాలుగేళ్ల పాటు సేవలు అందిస్తుంది.. దీని కోసం రూ.205 కోట్లతో బిడ్లు పిలిచారు. ఈ నెల 16వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది.. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు బిడ్లను తెరుస్తారు.. ప్రీబిడ్ సమావేశాన్ని 12న నిర్వహిస్తారు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేసింది. ఇటు విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు పనుల్ని కూడా వేగవంతం చేశారు.. ఈ మేరకు బిడ్ల వరకు ముందడుగు పడింది.

# నిస్సహాయితా... నిజాయితా...

హైదరాబాద్, మే 8, : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి బహిరంగంగా చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, అప్పుల భారం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన చేసిన ప్రకటనలు నిజాయతీగా చెప్పే ప్రయత్నమా లేక నిస్సహాయతను బహిర్గతం చేసే చర్యనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాయకుడు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపాలని భావించే సమాజంలో, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర ఇమేజ్‌ను, కాంగ్రెస్ పార్టీ అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తాయన్నది కీలక చర్చ.రేవంత్ రెడ్డి పదే పదే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిన అప్పుల భారంతో సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

ఈ వ్యాఖ్యలను కొందరు నిజాయతీగా, బహిరంగంగా సత్యాన్ని చెప్పే ప్రయత్నంగా చూస్తుండగా, మరికొందరు ఇది రాజకీయంగా తప్పుడు సంకేతాలను పంపుతుందని విమర్శిస్తున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా ప్రకటించడం వల్ల ప్రజల్లో ఆందోళన పెరుగుతుందని, పెట్టుబడిదారులు రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే, రేవంత్ రెడ్డి ఈ ప్రకటనల ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను హైలైట్ చేసి, ప్రజలకు వాస్తవ పరిస్థితిని వివరించాలని భావిస్తున్నట్లు కూడా కనిపిస్తోంది.పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో సహా అనేక హామీలు ప్రజల్లో భారీ ఆశలను రేకెత్తించాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత, ఉచిత బస్సు పథకం, రైతు రుణమాఫీ వంటి కొన్ని హామీలను అమలు చేసినప్పటికీ, ఇతర హామీల అమలు విషయంలో ఆలస్యం జరుగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దీనికి కారణమని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. కానీ, సామాన్య ప్రజలకు ఖజానా స్థితితో సంబంధం లేకుండా, హామీలు అమలు కావాలనే ఆశ ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఆర్థిక సంక్షోభం గురించి మాట్లాడటం వల్ల ప్రజల్లో నిరాశ పెరిగే అవకాశం ఉందని విమర్శకులు అంటున్నారు.


రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల గురించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆర్టీసీ ఉద్యోగులు, ఇతర సర్కారీ ఉద్యోగుల ఆందోళనలను మరింత తీవ్రతరం చేశాయి. వేతనాలు, బకాయిల చెల్లింపు విషయంలో ఆలస్యం కారణంగా ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టే ఆలోచనలో ఉన్నారు. ఖజానాలో డబ్బులు లేవని ముఖ్యమంత్రి చెప్పడం వల్ల ఈ ఆందోళనలు తగ్గుతాయా లేక మరింత ఉధృతమవుతాయా అన్నది ప్రశ్న. ఉద్యోగుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సందర్భంలో, రేవంత్ రెడ్డి నాయకత్వ శైలి, సమస్యలను ఎదుర్కొనే విధానం తీవ్ర పరీక్షకు గురవుతోంది.కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత వివాదాస్పదమయ్యాయి. ఈ ప్రకటనలు ఒకవైపు కేంద్రంతో సంబంధాల్లో ఒడిదొడుకులను సూచిస్తుండగా, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం బలహీనంగా కనిపించేలా చేస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టుల అనుమతులు సాధించడంలో రేవంత్ రెడ్డి ఎదుర్కొంటున్న సవాళ్లు నిజమైనవే అయినప్పటికీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెప్పడం వల్ల ఆయన ఇమేజ్‌పై ప్రభావం పడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోనూ చర్చకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఆయన నిజాయతీగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు వంటి నాయకులు సమర్థిస్తున్నప్పటికీ, పార్టీలోని అందరూ ఈ విధానాన్ని సమర్థించే అవకాశం తక్కువ. రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని బహిరంగంగా చర్చించడం వల్ల ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధం దొరికినట్లయిందని, ఇది కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చని అంటున్నారు. ఈ పరిస్థితిలో, రేవంత్ రెడ్డి తన నాయకత్వ శైలిని సమతుల్యం చేసుకోవడం, సమస్యలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే విధంగా వ్యవహరించడం కీలకం.

## నీళ్లు లేకుండా వరి

హైదరాబాద్, మే 8 వరి సాగులో హైదరాబాద్ శాస్త్రవేత్తలు అద్భుతం చేశారు. కరువును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే వంగడాలను సృష్టించారు. ధన్ 100 వరి రకం 30శాతం అధిక దిగుబడినిస్తుందని రాజేంద్రనగర్ ఐఐఆర్ఆర్ తెలిపింది. ఈ పూసా రైస్ డీఎస్‌టీ1 గా చెప్పుకునే వరివంగడం కరువు, చౌడును తట్టుకుని నిలబడుతుంది. అన్నింటికంటే ఇది 20 రోజులు ముందే చేతికొస్తుందని, ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వెల్లడించారు. ఈ మేరకు క్రిస్పర్?కాస్9 అనే జీనోమ్?ఎడిటింగ్ సాంకేతికతతో అభివృద్ధి చేసిన రెండు వరి వంగడాలను కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించారు. ఇది ప్రపంచంలోనే తొలి జన్యు సవరణ వరి రకంగా పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, భూతాపం తట్టుకుని అధిక దిగుబడిని ఇస్తుందని చెప్పారు. 'దేశంలో ప్రజాదరణ పొందిన సాంబ మసూరి వంగడానికి జన్యుసవరణ చేసి ధన్ 100 (కమల)' రకాన్ని అభివృద్ధి చేశాం. 'క్రిస్పర్'ను వినియోగించి సాంబ మసూరిలోని సైటోకినిన్ ఆక్సిడేస్ జన్యువుకు సవరణ చేశాం. సుమారు 3 ఏళ్లు పట్టింది. 2 ఏళ్లు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరీక్షలు చేశాం. ప్రస్తుతం మావద్ద ఈ రకానికి సంబంధించి మూల విత్తనాలు ఉన్నాయి. విత్తనాల విడుదలకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నాం. 19 శాతం పెరుగుదలతోపాటు 20 రోజుల ముందే పరిపక్వతకు వచ్చింది. ఈ వరి బలమైన కాండాలను కలిగివుండటంతో కరువును తట్టుకుని నిలబడుతుంది' అని డాక్టర్ సతేంద్ర కుమార్ మంగ్రౌతియా స్పష్టం చేశారు.

# మాతృభూమి పరిరక్షకుడు, భరతమాత వీర పుత్రుడు మహారాణా ప్రతాప్ సింగ్.

## -నేడు ఆయన జయంతి




మహారాణాప్రతాప్ సుమారు 485 సంవత్సరాల క్రితం రాజస్తాన్‌లోని చిత్తోడ్‌లో క్రీ.శ.1540 మే 9వ తేదీన జన్మించాడు. సిసోడియా వంశానికి చెందిన మహారాణా ఉదయ్‌సింగ్ రాణాప్రతాపుని తండ్రి. తల్లి రాణి జయవంత్‌బాయి. ఉదయ్‌సింగ్‌కు 25 మంది కుమారులు. అందరిలోకి పెద్దవాడు రాణాప్రతాప్. ఉదయ్‌సింగ్ తన ముద్దుల రాణి ధీర్‌భాయి కుమారుడు జున్‌మల్ సింగ్‌ను తన వారసునిగా ప్రకటించాడు. అయితే ఉదయ్‌సింగ్ మరణానంతరం మేవారు రాజ్యంలోని మంత్రులంతా చర్చించుకొని పరాక్రమవంతుడైన రాణా ప్రతాప్‌సింగ్‌ను మేవారు రాజుగా అభిషేకించారు. దాంతో ఆగ్రహించిన జన్‌మల్‌సింగ్ అక్బర్ సైన్యంలో సేనానిగా చేరి తన మాతృభూమి పైనే యుద్ధం చేశాడు. ఆనాటి రాజపుత్రుల రాజ్యకాంక్ష దేశ సంక్షేమాన్ని విస్మరించింది. మట్టి నుంచి మాణిక్యాలు అటువంటి విపత్కర పరిస్థితుల్లో క్రీ.శ.1572లో మేవారు రాజుగా అభిషిక్తుడైన మహారాణా ప్రతాప్‌సింగ్ మాతృభూమి రక్షణకై నడుంబిగించాడు. అక్బర్ పాదుషాను ఎదిరించడానికి శక్తివంతమైన సైన్యాన్ని తీర్చిదిద్దాడు. ఆరావళి పర్వత ప్రాంతాల్లో నివసించే భిల్లు యువకులను సమీకరించి వారిలో స్వాతంత్ర్య పిపాస రగిలించి ధైర్య సాహసాలుగల సైనికులుగా తీర్చిదిద్దాడు. మాతృభూమి కోసం ప్రాణాలు సైతం అర్పించే అరవీర భయంకరులైన సైనికులు మహా రాణాప్రతాప్ సైన్యంలో ఉండేవారు. మహా రాణాప్రతాప్ మేవారు సింహాసనాన్ని అధిష్ఠించేనాటికి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. నలువైపులా శత్రువులు పొంచి ఉన్నారు. శత్రువు వద్ద అపార ధనం, ఇతర సాధనాలు ఉన్నాయి. లక్షల సంఖ్యలో సైన్యం ఉంది. ఆ సమయంలో ఛిత్తోడ్‌ను స్వతంత్రం చేసేవరకు 'బంగారు పళ్ళెంలో భోజనం చేయనని, మెత్తని పరుపులపై నిద్రించనని, రాజప్రాసాదంలో నిద్రించనని' మహా రాణాప్రతాప్ భీషణ ప్రతిజ్ఞ చేశాడు. సుమారు 25 సంవత్సరాల పాటు అక్బర్‌తో పోరాటం చేసిన మహా రాణాప్రతాప్ ఒక సామాన్య సైనికునివలె జీవించాడు. ఒక దశలో తినడానికి తిండి కూడా సరిగాలేని సమయంలో గడ్డి రొట్టెలను తినేవాడని చిత్తోఢ్‌గఢ్‌లో నేటికీ అనేక కథలు ప్రచలితంలో ఉన్నాయి. మహా రాణాప్రతాప్ జీవనశైలి, పరాక్రమాన్ని స్వయంగా తిలకించిన శీతల్ అనే కవి రాణాపై ఓ ప్రేరణ దాయకమైన గేయకవిత్వం రచించాడు. రాణాప్రతాప్ తన తలపాగాను శీతల్‌కు తొడిగి సన్మానించాడు. శీతల్ కవి గ్రామాల్లో పర్యటిస్తూ మేవారు రాజు శౌర్యగాథలను గానం చేసేవాడు. చివరకు ఆగ్రాలోని అక్బరు పాదుషా కొలువులో కూడా శీతల్ కవి రాణాప్రతాపుని శౌర్యాన్ని గానం చేశాడు. రాణాకే ప్రాధాన్యం ఇస్తాను అక్కడొక ఒళ్ళు గగుర్పొడిచే సంఘటన ఒకటి జరిగింది. సాధారణంగా అక్బర్ అస్థానంలోకి ప్రవేశించగానే ఎవరైనా తల వంచి, కుడి చేత్తో చక్రవర్తి అక్బర్‌కు సలామ్ చేయాలి. శీతల్ కవి అక్బర్ ఆస్థానంలోకి ప్రవేశించగానే రాణాప్రతాప్ తన శిరస్సున తొడిగిన తలపాగాను తీసి కుడి చేత్తో పట్టుకొని, తల వంచి, ఎడమ చేత్తో సలామ్ చేశాడు. ఎడమ చేతి సలామ్ చక్రవర్తికి ఆగ్రహం తెప్పించింది. ఒక్క క్షణం తన కోపాన్ని అణచిపెట్టుకుని ఎందుకు అలా చేశావని అడిగాడు శీతల్ కవిని. అప్పుడు శీతల్ కవి ఇలా చెప్పాడు..'పాదుషా జీ.. ఎడమ చేత్తో మీకు సలామ్ చేసిన నా తప్పును మన్నించండి. దానికి బలమైన కారణమే ఉంది. నెత్తిన ఉన్న ఈ తలపాగాను నాకు మహా వీరుడైన రాణా ప్రతాప్ సింగ్ బహూకరించి, స్వయంగా తన చేతులతో నా శిరస్సుకు తొడిగారు. కాబట్టి ఆ తలపాగా ఉన్న నా శిరస్సును మీ ముందు వంచటం అంటే ఇంతవరకు మీకు లొంగని ఆ వీరుని అవమానించటమే అవుతుంది. అందుకని ఆ తలపాగాను తీసి చేత్తో పట్టుకుని మీ ముందు తల వంచాను. అంతటి మహావీరుని తలపాగాను ఎడమ చేత్తో పట్టుకోవటమంటే కూడా అతనిని అవమానించటమే అవుతుంది. అందుకే తలపాగా కుడిచేత్తో పట్టుకుని మిగిలిన చేత్తో మీకు సలామ్ చేశాను. మీకు భయపడటం కన్నా మహా రాణాప్రతాప్ వీరత్వాన్ని చాటడానికే నేను ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాను' అన్నాడు శీతల్ కవి ధైర్యంతోనూ, ఆత్మవిశ్వాసంతోనూ. శీతల్ ఆత్మస్థైర్యాన్ని చూసి అక్బర్ పాదుషా నిశ్చేష్ఠుడయ్యాడు.హల్దీఘాటీ పోరాటంహల్దీఘాటీ పోరాటానికి ప్రపంచ యుద్ధ వ్యూహాలలో ప్రత్యేక స్థానం ఉంది. రాణా ప్రతాప్‌ను తన అధికార పరిధిలోకి తీసుకురావడానికి అక్బర్ పాదుషా చేసిన ప్రయత్నాలు అన్నీ విఫలమయ్యాయి. రాయబారం విఫలం కావడంతో యుద్ధం అనివార్యమైంది. అక్బర్‌కు రాణాప్రతాప్ ఒక సమస్యగా తయారయ్యాడు. రాణాప్రతాప్‌తో యుద్ధం చేయడానికే అక్బర్ నిశ్చయించాడు. రాణాప్రతాప్‌పై పోరాటానికి అక్బర్ రెండు లక్షల సైనికులతో పెద్ద సైన్యాన్ని సిద్ధంచేసి దానికి రాజా మాన్‌సింగ్‌ను సేనాధిపతిని చేశాడు. ఒక హిందూ రాజుపై విదే?

# ఆర్ఆర్ఆర్' సౌత్ అలైన్‌మెంట్ లో మార్పులు

హైదరాబాద్, మే 8, రీజినల్ రింగ్ రోడ్డు (దక్షిణ భాగం) నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం? పలు మార్పులు సూచించారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని అధికారులకు స్పష్టం చేశారు.రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకునే పనిలో ఉంది. తాజాగా ముఖ్యమంత్రి రెడ్డి?ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం నిర్మాణ పనులపై సమీక్షించారు. అధికారులకు కీలక సూచనలు చేశారు.తెలంగాణలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల నిర్మాణం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇతర రహదారుల నిర్మాణం, జంక్షన్లు, వాటి మధ్య అనుసంధానత ఉండాలని సూచించారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ భాగం) కు సంబంధించిన అలైన్‌మెంట్‌ను పరిశీలించిన అనంతరం?.. పలు మార్పులు సూచించారు.


ఆర్ఆర్ఆర్(సౌత్) పనులు – సీఎం కీలక సూచనలు:

ఆర్ఆర్ఆర్ (దక్షిణ భాగం)కు సంబంధించిన అలైన్‌మెంట్‌కు సంబంధించి అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు.అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వరాదని స్పష్టం చేశారు.శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలి. ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్, నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.తెలంగాణకు మరో మణిహారంగా రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు నిలవనుంది. ఆర్ఆర్ఆర్‌ను 348 కిలోమీటర్ల పొడవున రెండు భాగాలుగా (ఉత్తర, దక్షిణ) నిర్మించనున్నారు. దీనికి పది వేల ఎకరాల వరకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ ప్రక్రియ కూడా షురూ అయింది.రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో భూసేకరణతో పాటు ఇతర ప్రాథమిక ప్రక్రియలు మొదలయ్యాయి. మొత్తం ఐదు ప్యాకేజీల్లో చేపడుతున్నారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల మీదుగా దీన్ని నిర్మించనున్నారు. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు తోపాటు.. జాతీయ రహదారులు, ఇతర జిల్లా కేంద్రాలకు వెళ్లే మార్గాలను దృష్టిలో పెట్టుకుని ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 11 ఇంటర్‌ఛేంజ్‌లతో పాటు టోల్‌ప్లాజాలు, రెస్ట్‌రూంలు, సర్వీసు రోడ్లు, బస్‌బేలు, ట్రక్ బేలు నిర్మించనున్నారు

ఇప్పటికే పలువురు రైతులు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. కొందరు బాధితులు ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వీరితో అధికారులు చర్చలు జరుపుతోంది. నష్ట పరిహారం విషయంలో చర్చలు కొలిక్కి వస్తే? ఉత్తర భాగం పనులు పూర్తిస్థాయిలో సుగమం అవుతుందని స్పష్టం చేస్తున్నారు.హైదరాబాద్‌కు చుట్టూ 60 – 70 కిలోమీటర్ల అవతల తెలంగాణలోని పలు ప్రధాన జిల్లాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఇక దక్షిణ భాగం 182 కిలోమీటర్ల మేర ఉంటుందనేది ప్రాథమిక అంచనా. ఇది సంగారెడ్డి నుంచి కంది,నవాబ్‌పేట, చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, ఆమన్‌గల్, మర్రిగూడ, సంస్థాన్ నారాయణపూర్ మీదుగా చౌటుప్పల్ వరకు పొడవు విస్తరించి ఉండనుంది. ఇక్కడ కూడా భూసేకరణ విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటిని అధిగమించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

# పద కవితా పితామహుడు, వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమయ్య

## -నేడు ఆయన జయంతి.



పద కవితా పితామహుడు, వాగ్గేయకారుడు అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులువైశాఖమాసం విశాఖ నక్షత్రంలో ఒక శుభలగ్నంలో మూడు గ్రహాలు ఉన్నత దశలో వుండగా నారాయణసూరి, లక్కమాంబలకు నందకాంశమున పుత్రోదయమైనది, మగశిశువు గా ఉదయించాడు. సర్వధారి సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడు (మే 9, 1408) కడప జిల్లా లోని రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామములో అన్నమయ్య జన్మించాడు. 8వ యేట అన్నమయ్యకు ఆయన గురువు ఘనవిష్ణు దీక్షనొసగినపుడు అన్నమాచార్య నామం స్థిరపడింది. నారాయణసూరి ఆ శిశువునకు ఆగమోక్తంగా జాతకర్మ చేశాడు.అన్నమాచార్య తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు (సాధారణ భాషలో గేయాలను కూర్చేవారు). అన్నమయ్యకు పదకవితా పితామహుడు అని బిరుదు ఉన్నది. దక్షిణాపథంలో భజన సాంప్రదాయానికి, పదకవితాశైలికి ఆద్యుడు. గొప్ప వైష్ణవ భక్తుడు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ని, అహోబిలము లోని నరసింహ స్వామి ని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ 32వేలకు పైగా కీర్తనలు రచించాడు . అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలలో భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, భావలాలిత్యం పెనవేసికొని ఉంటాయి.కన్నడ వాగ్గేయకారుడు పురందరదాసు అన్నమయ్యను శ్రీనివాసుని అవతారంగా ప్రశంసించాడంటారు. (సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని శ్రీవైష్ణవసంప్రదాయంలో నమ్మకం ఉన్నది. ప్రధాన మందిరంలో ఘంట అవతారమని కూడా అంటారు). త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడు.చందమామ రావే జాబిల్లి రావే అంటే వేంకటేశుడు ముద్దలు తిన్నాడో తినలేదో కానీ, తెలుగు పిల్లలు మాత్రము గబుక్కున తింటారు. జోఅచ్యుతానంద జో జో ముకుందా అంటే ముకుందుడు నిద్ర పోతాడో లేదో కానీ తెలుగు పిల్లలు మాత్రము హాయిగా నిద్ర పోతారు. అన్నమయ్య పాటలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలు. అవి తెలుగు సంస్కృతిలో ఒక భాగమైపోయినాయి; జనాల నోళ్ళలో నాటుకొని పోయినాయి. తుమ్మెద పాటలు, గొబ్బిళ్ళ పాటలు, శృంగార గీతాలు, ఆధ్యాత్మిక పదాలు – ఇలా మొత్తము ముప్పైరెండు వేల పాటలు వ్రాసాడు.95 సంవత్సరాలు పరిపూర్ణ జీవితం గడిపిన అన్నమయ్య దుందుభి నామ సంవత్సరం ఫల్గుణ బహుళ ద్వాదశి నాడు (1503 ఫిబ్రవరి 23) పరమపదించాడు. రాగిరేకులమీద వ్రాసిన తిథుల కారణంగా అతని జన్మ, మరణ దినాలు తెలుస్తున్నాయి.

# స్వాతంత్ర్య సమరయోధురాలు, సామాజిక కార్యకర్త దుర్గాబాయి దేశ్ముఖ్

## – నేడు ఆమే వర్ధంతి



దుర్గాభాయి దేశ్ ముఖ్ ఒక పేరుపొందిన స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు ఒక సామాజిక కార్యకర్త. ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జూలై 15, 1909 న కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు.

పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన అందించేవారు. బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్యులేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్‌లో), 1942లో ఎల్.ఎల్.బి పూర్తిచేసింది.న్యాయశాస్త్రం చదివి మద్రాసులో హైకోర్టు వద్ద ప్రాక్టీసు ప్రారంభిస్తుంది దుర్గాభాయి దేశముఖ్ రాజకీయ నాయకురాలు కూడా. ఆమె భారతదేశం యొక్క రాజ్యాంగ సభ మరియు భారతదేశం యొక్క ప్రణాళికా సంఘం సభ్యురాలు.

దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకుంది. తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. మహాత్ముని సూచన మేరకు ఏ మాత్రం ఆలోచించకుండా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా ఇస్తుంది.

ఈమె స్థాపించిన రెండు ఆసుపత్రులు, మూడు పాఠశాలలు, రెండు కాలేజీలు నేటికీ స్త్రీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నాయి.ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

ఈమె ఆధ్వర్యంలో 1937లో చెన్నైలో ఆంధ్ర మహిళా సభ స్థాపించబడింది. ఈమె 1941లో ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి, సంపాదకత్వ బాధ్యతలను నెరవేర్చింది.

1923లో కాకినాడలోని కాంగ్రెస్ సభలకు వాలంటీరుగా పనిచేస్తూ నెహ్రూ వద్ద టిక్కెట్ లేని కారణము చేత ఆయనను అనుమతించక, తన కర్తవ్య నిర్వహణకు గాను ఆయన నుండి ప్రశంసలను పొందింది. ఆ పై మహాత్ముని ఆంధ్ర పర్యటనలలో ఆయన హిందీ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించింది. ఉప్పు సత్యాగ్రహములో పాల్గొని అరెస్టు కాబడింది.

భారత రాజ్యాంగ నిర్మాణ సభలో 1946 నుండి 1950 వరకు సభ్యురాలిగా పనిచేసిన పిమ్మట, 1952లో ప్లానింగ్ కమిషన్ సభ్యురాలిగా పనిచేసారు. ఆ సందర్భములో సి.డి.దేశ్‌ముఖ్తో కలిగిన పరిచయం పరిణయానికి దారి తీసింది. వీరి వివాహము 1953 జనవరి 22న జరిగింది. ఈవిడ 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు (సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్) వ్యవస్థాపక అధ్యక్షురాలిగా పనిచేసారు. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పనిచేసారు. వీరి స్వీయచరిత్ర భాషించిన శిలలు అన్న పేరుతో వెలువడింది. 1958లో హైదరాబాదులో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మహిళా వసతిగృహ ఏర్పాటుకై పాటుపడటమేగాక రాష్ట్రమంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు మరియు వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు.

. ఆంధ్ర విశ్వవిద్యాలయంనుండి గౌరవ డాక్టరేట్1971 – నెహ్రూ లిటరసీ అవార్డు వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా వచ్చింది. ఈమెకు1975 సంవత్సరంలో భారతప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ఇచ్చి సత్కరించింది. అదే సంవత్సరం ఆవిడ భర్త సి.డి.దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందారు. ఈమె చిత్రంతో భారతప్రభుత్వం ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది.

ఈమె జా&జపకార్థం రాజమండ్రిలోని కోటిపల్లి బస్టాండు వద్ద గల స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ విగ్రహంను స్థాపించారు. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు వారు 1998లో ఈవిడ పేరున డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డును నెలకొల్పారు. ఈ వార్షిక అవార్డు మహిళాభ్యున్నతికి పాటుపడే స్వచ్ఛంద సంస్థకై ఉద్దేశించబడింది. ఢిల్లీలో ఉన్న బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ వారు 2006లో ఈవిడ పేరున దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్‌ను నెలకొల్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 1987లో నెలకొల్పబడిన సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ 2006లో డా.దుర్గాబాయి దేశ్‌ముఖ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్‌గా నామాంతరం చెందింది.

చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి...1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు. మరణంలేని ఓ వ్యవస్థగా ఆమె ఎప్పుడూ మనమధ్యనే చిరస్థాయిగా జీవించి ఉన్నారు.:

# తెరపైకి మంత్రివర్గ విస్తరణ

హైదరాబాద్, మే 8, తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బుధవారం ఢిల్లీకి రావాలంటూ కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు అందినట్టు ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి పర్యటనతో మంత్రివర్గ విస్తరణపై స్పష్టత వస్తుందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లతో కలిసి ఢిల్లీకి వెళ్లనున్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చిన పిలుపు కావడంతో.. తెలంగాణలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం తీసుకునే అవకాశముందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లు రాష్ట్ర నేతలతో గతంలో పలు దఫాలుగా చర్చించారు.రెండు నెలల క్రితమే మంత్రి వర్గ విస్తరణ అంటూ హడావుడి జరిగినా ఎటూ తేల్చలేదు. చివరిసారిగా అందరి అభిప్రాయాలు తీసుకొని, మంత్రి వర్గ విస్తరణపై నిర్ణయాన్ని తెలియ చేస్తామని చెప్పారు.ఆ తర్వాత ఎలాంటి కదలిక లేకుండా ఉండిపోయింది.తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీకి రావాలని మంగళ వారం రాత్రి పిలుపు రావడంతో మంత్రివర్గ విస్తరణపైనే భేటీ ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. బుధవారం సాయంత్రం నీటిపారుదల శాఖకు చెందిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి పాల్గొనాల్సి ఉండగా ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో వాటిని రద్దు చేశారు.తెలంగాణ మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా వాటిని ఆశిస్తున్న వారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. తాజా విస్తరణలో నలుగురికి అవకాశం దక్కొచ్చని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. వీరిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, జి. వివేక్, పి.సుదర్శన్ రెడ్డి వంటి వారికి మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ప్రచారం జరుగుతోంది.

# గ్రామాల్లో ఎన్నికల హడావిడి

హైదరాబాద్, మే 8, తెలంగాణలో ఏడాదిగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయా? అంటే అవుననే సమాధానమే ప్రభుత్వ వర్గాల నుండి వినిపిస్తోంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కావడంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తిచేసి గ్రామాల్లో పాలకవర్గాలను ఏర్పాటుచేయాలని సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో స్థానిక సంస్థలకు పాలకవర్గాలు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడుతోంది. ఏడాదికాలంగా గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది... అధికారంలోకి వచ్చింది మొదలు రేపు మాపు అంటూనే ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోంది కాంగ్రెస్ సర్కార్. అయితే మరో రెండునెలల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలు, మండల పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిద్ధమైందంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తెలంగాణలో కులగణన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ డేటా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. కానీ ఈ రిజర్వేషన్ల అంశం పెండింగ్ లో ఉండటంవల్లే ఎన్నికలు ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రాగానే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. జూలైలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు దిశగా ప్రభుత్వం పావులు కదుపుతున్నట్లు రాజకీయ వర్గాల సమాచారం.ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయితీ ఎన్నికలకు సిద్ధమయ్యింది. బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకుంది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలువడగానే షెడ్యూల్ విడుదలచేసి నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జూన్ చివర్లో లేదంటే జూలై ఆరంభంలో పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు కొద్దిరోజుల వ్యవధిలోనే నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయితీ ఎన్నికలను ఒకే విడతలో నిర్వహించి కేవలం 15-20 రోజుల్లో ఈ ప్రాసెస్ ను పూర్తిచేయాలని... మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను కూడా ఇలాగే తక్కువ సమయంలో పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఇలా ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను ఈసి పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతా ఓకే అయితే జూలైలో గ్రామాల్లో ఎన్నికల హడావిడి మొదలుకానుంది.

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు..

ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే.. తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితిని దాటుతుంది. అయితే ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది, తద్వారా న్యాయ సమీక్ష నుండి రక్షణ పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ బిల్లు ప్రస్తుతం గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూస్తోంది.

ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పెరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని 540 మండలాల పరిధిలో ఉన్న 12,966 గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి.

అలాగే, 1,14,620 వార్డులకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది. గత ఎన్నికల్లో 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

# అడ్డంగా బుక్ చేస్తున్న షీ టీమ్స్...

హైదరాబాద్, మే 8, దేశంలో ఎన్ని కఠిన చట్టాలు అమలు చేస్తున్నా లైంగిక వేధింపులు ఆగట్లేదు. 90శాతం మహిళలపైనే కామాంధులు లైంగిక దాడికి పాల్పడుతున్నారు. పసి పిల్లల నుంచి ముసలమ్మలదాకా వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో డేటింగ్, లివింగ్ రిలేషన్ పేరిట దారుణాలు జరుగుతున్నాయి. తాజాగా బయటపడిన కొన్ని ఘటనలపై షీ టీమ్స్ ప్రత్యేక దృష్టిపెట్టాయి. 100 మందికిపైగా నిందితులను పక్కా ఆధారాలతో పట్టుకుని శిక్షలు విధిస్తున్నాయి.

నగ్న వీడియోలు తీసి బ్లాక్ మెయిల్..

హైదరాబాద్‌లో ఓ వ్యక్తికి ఫేస్ బుక్ లో పరిచమైన మహిళతో అక్రమ సంబంధం కుదిరింది. దీంతో ఆమెను ఓయో రూమ్ కు తీసుకెళ్లి, నమ్మించి నగ్నంగా ఉన్నప్పుడు వీడియోలు చిత్రీకరించాడు. ఆ తర్వాత ఆమె నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతోపాటు తనకు కావాల్సినప్పుడు రావాలని బెదిరించాడు. మరింతమంది స్త్రీలను శృంగారంలో కోసం పపించాలని వేధించాడు. దీంతో వెంటనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా.. షీ?టీమ్స్ బృందాలు అరెస్ట్ చేసినట్లు డీసీపీ డాక్టర్ ఎన్‌జేపీ లావణ్య తెలిపారు. నిదింతుడికి 3 రోజుల జైలు శిక్ష వేశారు.

పోలీసులకే షాక్ ఇచ్చిన యువతి..

ఇలాంటిదే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. బేగంపేటకు చెందిన ఓ యువతి తన ఫ్రెండ్స్ తో కలిసి పార్టీ చేసుకుంది. అయితే ఇదంతా రహస్యంగా వీడియో తీసిన పక్క ఇంట్లో ఉండే యువకుడు.. ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. తనతో పడుకోవాలంటూ వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు చేయడంతో షీ?టీమ్స్ నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా 4 రోజుల జైలు శిక్ష విధించింది న్యాయస్థానం. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర ఉండే ఓ యువతి గుర్తు తెలియని వ్యక్తి లైంగిక దాడి చేశాడంటూ ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. కానీ విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. పోలీసులనే టార్గెట్‌చేసిన యువతి వారి ఫోన్లు తీసుకుని అశ్లీల చిత్రాలను తన నెంబర్‌కు పంపించుకుంది. ఆ తర్వాత పోలీసులనే బెదిరించగా ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

చెత్త బండి డ్రైవర్ పిచ్చి చూపులు..

హైదరాబాద్‌లో ఇది అత్యంత దారుణమైన కేసు. ఇంటి చెత్త సేకరించే ఆటో డ్రైవర్ ఓ మహిళను లైగికంగా వేధించాడు. అసభ్యంగా మాట్లాడటం, ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో బాధితురాలు షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. డెకాయ్ ఆపరేషన్ చేసిన అధికారులు అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా 4 రోజుల జైలు శిక్ష వేసింది. మరో కేసులో ప్రేమ పేరుతో బాలికను ట్రాప్ చేసిన దుర్మార్గుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, మాదన్నపేట, ఛత్రినాకలో బాలికలను వేధిస్తున్న గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోచోట పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కోరిక తీరగానే మొహం చాటేసిన యువకుడిపై షీ?టీమ్స్ పోక్సో కేసు నమోదు చేయించాయి. ఇదిలా ఉంటే.. బహిరంగ ప్రదేశాల్లో యువతులు, మహిళలను టార్చర్ చేస్తున్న 49 మంది పోకిరీలను షీ?టీమ్స్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి.

తియ్యటి మాటలు నమ్మొద్దు..

ఈ సందర్భంగా ప్రజలు, మహిళలకు పోలీసులు కీలక సూచనలు చేశారు. 'సోషల్ మీడియా పరిచయాలతో అప్రమత్తంగా ఉండండి. అపరిచితుల తియ్యటి మాటల్ని నమ్మకండి.

మంచిగా మాట్లాడుతున్నారు కదా అని వ్యక్తిగత వివరాలు, ఫోటోలు షేర్ చేసుకోకండి. ఎవరైనా సోషల్‌మీడియాలో వేధింపులకు గురిచేస్తే తక్షణమే పోలీసులను ఆశ్రయించండి. మీ గోప్యతకు భంగం వాటిల్లకుండా పరిష్కారం లభిస్తుంది' అని పోస్ట్ పెట్టారు.

# కూలిన హెలికాప్టర్.. నలుగురు దుర్మరణం

డెహ్రాడూన్, మే 8, (న్యూస్ పల్స్) చార్‌ధామ్ యాత్ర కోసం బయల్దేరిన హెలికాప్టర్ కూలిపోయింది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో నలుగురు సజీవదహనమయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని తెలిసింది. ఈ మేరకు గర్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ప్రమాదాన్ని ధృవీకరించారు. ఉత్తరకాశి జిల్లాలోని గంగానిలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, పరిపాలన, ఔఆఖీఈ-ూఆఖీఈ బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలను చేపట్టాయి.ప్రమాద స్థలంలో మృతదేహాలను స్వాదీనం చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. హెలికాప్టర్ ముక్కలు, ముక్కలుగా పేలిపోయింది. ఆ హెలికాప్టర్ ప్రైవేట్ కంపెనీ ఏరో ట్రింక్ కు చెందినదిగా తెలిసింది. ఏడుగురు ప్రయాణికులతో వెళుతుండగా ప్రమాదానికి గురైంది.ఉత్తరకాశీ జిల్లాలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. ఆయన తన చీ హ్యాండిల్ ద్వారా ట్వీట్ చేస్తూ, ూఆఖీఈ, జిల్లా పరిపాలన బృందాలు వెంటనే సహాయక చర్యల కోసం సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన వారికి సరైన చికిత్స సదుపాయాలను అందించాలని, ప్రమాదంపై పూర్తి దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

కరీంనగర్, మే 8 తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు.అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షల మంది భక్తులు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారని, తెలంగాణ ఏర్పడిన వచ్చిన తొలి పుష్కరాలని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. సరస్వతి పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రారంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభమయ్యేలోపు అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు.ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు మంత్రి. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరానికి సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు మంత్రులు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని సరస్వతి పుష్కరాలు ప్రారంభిస్తారన్నారు.




# గొంతు కోసి మహిళ హత్య

హైదరాబాద్ చంద్రయాన్ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కేశవగిరి ప్రాంతంలో ఉన్న ఒక ఇంట్లో నుండి మంటలు వస్తుండటం తో స్థానికులు 100 డయల్ చేసి మంటలను ఆర్పుగా ఇంట్లో మహిళను గొంతు కోసి కాల్చిహత్య చేసినట్లు తెలిసింది. డివిజన్ నైట్ ఆఫీసర్ బండ్లగూడ ఇన్స్పెక్టర్ గురునాథ్ సంఘటన స్థలానికి చేరుకొన్నారు , సైబర్ క్రైమ్ డీసీపీ కవిత కూడా వచ్చి ఇది హత్య చేసి కాల్చినట్లుఅని నిర్ధారించారు. ఇంట్లో ఉన్న వస్తువులను వెదక గా ఆమె పేరు కేతవత్ బుజ్జి భర్త రూప్ల గా గుర్తించారు ఆమెకు ఒక కొడుకు అతను అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటాడు మహిళ కూలి చేసుకొని బ్రతుకుతుంది అని తెలిసింది సంఘటన విషయం తెలుసుకొన్న చంద్రయాన్ గుట్ట ఇన్స్పెక్టర్ గోపి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు



# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి

హైదరాబాద్ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గురువారం ఉదయం మరణించారు. అయన మృతి పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. హబ్సిగూడ లోని నివాసానికి వెళ్లి రాజిరెడ్డి పార్ధీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా "ఆపరేషన్ చబుత్రా"

## గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు.



గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ గారి పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు.

రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగా బయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది.

యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పూట బయట తిరుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది.

ఆపరేషన్ చభుత్ర లో పట్టుబడిన వారి యొక్క వెహికల్స్ ను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి తెలిపినారు.ఈ యొక్క ఆపరేషన్ చభుత్ర లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు..

## పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించండి...

## గోదావరిఖని ఏసిపి మడత రమేష్.



కమాన్ పూర్ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీకి చెందిన స్పందన పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

క్రమశిక్షణతో బాగా చదివి మీ లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. తను చాంబర్లో ఇటీవల ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ అలవాటు ఉందని అన్నారు. యోగ క్రీడల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీ హర్షిని 536, సిహెచ్.ఆశ్రిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.ఆశ్రిత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదెల యాదవ్, ప్రిన్సిపాల్ ఆర్.రవీందర్ రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

కొడిమ్యాల, జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామం లో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు , మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.

యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.

గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తంత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశిని కోటి ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు...



జమ్మికుంట గురువారం రోజున బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందకుంట టెంపుల్ మాజీ చైర్మన్ దేశిని కోటి, ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పేరుతో ప్రత్యేక పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా దేశిని కోటి, మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ అని.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడని పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,.మారెపల్లి బిక్షపతి, ఎలగందుల శ్వేత, శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. దిడ్డి రామ్మోహన్. కుడాడి రాజన్న. గుల్లి పూలమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్,ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, సజ్జాద్ మొహమ్మద్, పాతకాల రమేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

## ఉగ్రవాదులతో పాకిస్తాన్ ఆర్మీ...

## ఇంత కంటే ఏం కావాలంటున్న భారత్

న్యూఢిల్లీ, మే 8, (న్యూస్ పల్స్) పంచ దేశాల్లారా ఇదిగో సాక్ష్యం.. పాకిస్తాన్‌లో సైన్యానికి, టెర్రరిస్టులకు మధ్య ఎలాంటి తేడా లేదనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనం. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు బహిరంగంగా టెర్రరిస్టుల అంత్యక్రియల్లో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దృశ్యం పాకిస్తాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అసలు ముఖం మరోసారి బయటపడింది.పాకిస్తాన్ ఆర్మీకి చెందిన యూనిఫామ్ ధరించిన అధికారులు, టెర్రరిస్టుల అంతిమ యాత్రలో గౌరవంగా నిలబడి ఉండడం, వారి అంత్యక్రియల కార్యక్రమాలలో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సాధారణ సైనికులు పాల్గొనడం కాదు, ఉన్నత స్థాయి అధికారులు కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేస్తూ వారి మృతికి సంతాపం తెలుపుతున్నట్లు కనిపిస్తోంది.టెర్రరిస్టులకు పాకిస్తాన్ ఆర్మీ బహిరంగంగా మద్దతు తెలుపుతున్న ఈ దృశ్యం, అంతర్జాతీయ సమాజానికి ఒక హెచ్చరిక లాంటిది. ఉగ్రవాదంపై పోరాడుతున్నామని ప్రపంచానికి చెబుతున్న పాకిస్తాన్, వాస్తవానికి ఉగ్రవాదులను ప్రోత్సహిస్తోందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఇలాంటి ఘటనలు ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పాకిస్తాన్ ఆర్మీ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు, వారికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు అనేక నివేదికలు వెలువడ్డాయి. అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై పోరాటం గురించి మాట్లాడే పాకిస్తాన్, తెర వెనుక ఉగ్రవాదులకు అన్ని విధాలా సహాయం చేస్తూ వస్తోంది. ఈ వీడియోతో ఆ వాదనలకు మరింత బలం చేకూరినట్లయింది.భారత్ ఎప్పటినుంచో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తోంది. సరిహద్దుల్లో చొరబాట్లు, దాడులు చేయిస్తుంది పాకిస్తాన్ ఆర్మీ శిక్షణ పొందిన టెర్రరిస్టులే అని అనేక సార్లు ప్రూఫ్ లతో సహా తెలిపింది. ఇప్పుడు ఈ వీడియో భారత వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

# పాకిస్తాన్ లెక్క సరిచేసిన మోదీ

పహల్గాం, పఠాన్‌కోట్, రియాసీ వంటి దాడులతో భారత్‌పై ఉగ్రవాద దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల వెనుక పాకిస్థాన్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి సంస్థలు నడిపే శిక్షణ శిబిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ శిబిరాలు ఉగ్రవాదులకు శిక్షణ, ఆయుధాలు, సొరంగాల నెట్‌వర్క్‌ల ద్వారా భారత్‌లోకి చొరబాటు వంటి సౌకర్యాలను అందిస్తున్నాయి. పాకిస్తాన్ వక్రబుద్ధి ఏమాత్రం మారడంలేదు. బోర్డర్‌లో బరి తెగించి వ్యవహరిస్తూనే ఉంది. భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో యుద్ధ పరిస్థితులు కమ్ముకొస్తున్నా.. తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నా.. ఉగ్ర శిబిరాలే టార్గెట్‌గా ఇండియన్ ఆర్మీ విరుచుకుపడుతున్నా.. దాయాది దేశంలో మార్పు కనిపించడంలేదు. గత కొద్దిరోజులుగా జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా పాక్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపు దాడులు చేపట్టింది. ఉగ్రస్థావరాలపై భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అదేసమయంలో.. పాక్ రేంజర్లు బోర్డర్‌లో రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల్లో విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ భారత పౌరుల ప్రాణాలు తీస్తున్నారు.ఇండియన్ ఆర్మీ స్ట్రాంగ్ ఎటాక్‌తో.. ఏం చేయాలో అర్థం కాని పాక్ సైన్యం అమాయకులను పొట్టనబెట్టుకుంటోంది. మరోసారి సరిహద్దుల్లో కాల్పులు జరపడంతో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 50 మందివరకు గాయపడినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. ఇక.. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. మృతులతోపాటు గాయపడ్డవారంతా పూంచ్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు.గాయపడ్డవారిలోనూ పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. పూంచ్, తంగ్ధర్ సెక్టార్లలో పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. అయితే.. భారత సైన్యం కాల్పుల్లో పలువురు పాక్ సైనికులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు.మొత్తంగా.. ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా.. ఎల్‌వోసీ వెంట గ్రామాలపై విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ పాక్ తన కుట్ర బుద్ధిని ప్రదర్శిస్తోంది.జైషే మహ్మద్ కార్యాచరణ కేంద్రంగా పిలిచే ఈ శిబిరం సరిహద్దుకు 100 కి.మీ. దూరంలో ఉంది. పుల్వామా దాడి సహా అనేక కుట్రలు ఇక్కడ పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ ఈ కేంద్రాన్ని తన నివాసంగా కూడా ఉపయోగిస్తాడు. ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ వంటి నాయకుల కుటుంబాలతో సహా 600 మంది ఉగ్రవాదుల నివాసాలు ఈ క్యాంపస్‌లో ఉన్నాయి. ఆత్మాహుతి దాడులకు శిక్షణ, ప్రణాళికలు ఇక్కడే జరుగుతాయి. జమ్మూకశ్మీర్‌లోని సాంబా సెక్టర్‌కు ఆరు కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం సొరంగాల తవ్వకంలో కేంద్రంగా ఉంది. షకర్గర్ ప్రాంతంలో జైషే, లష్కరేలు సొరంగాల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. మత్తు పదార్థాల రవాణా, హిజ్బుల్ ముజాహిద్దీన్ కమ్యూనికేషన్ సెంటర్లు, ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్‌కు పారాగ్లైడింగ్ శిక్షణ వంటివి ఇక్కడ జరుగుతాయి. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడికి ఇక్కడే ఉగ్రవాదులకు బ్రెయిన్‌వాష్ చేశారునియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం జైషే ఆయుధాగారంగా పనిచేస్తుంది. 125 మందికి శిక్షణ సౌకర్యాలతో, హాఫీజ్ అబ్దుల్ షకూర్ నేతృత్వంలో నడుస్తుంది. 2016 నగ్రోటా ఆర్మీ క్యాంప్ దాడి, 2023 పూంఛ్, రియాసీ దాడులకు ఈ కేంద్రం బాధ్యత వహించింది. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఇక్కడ నిల్వ చేస్తారు.సరిహద్దుకు 30 కి.మీ. దూరంలో 82 ఎకరాల్లో విస్తరించిన ఈ క్యాంపస్ లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తుంది. మదర్సా, మార్కెట్‌లతో సహా 1000 మందికి శిక్షణ సౌకర్యాలు ఉన్నాయి. ఒసామా బిన్ లాడెన్ 2000లో 10 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చాడు. 26/11 ముంబై దాడిలో పాల్గొన్న అజ్మల్ కసబ్ ఇక్కడ శిక్షణ పొందాడు. హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీ వంటి నాయకులు ఇక్కడ నివసిస్తారు.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉన్న ఈ శిబిరం లష్కరే లాంచ్‌ప్యాడ్‌గా పనిచేస్తుంది. 150 మందికి శిక్షణ సౌకర్యాలతో, పూంఛ్, రాజౌరి, రియాసీ సెక్టార్లలోకి ఉగ్రవాదులను పంపిస్తుంది. ఖాసీం గుజ్జర్, అనాసీరార్ నేతృత్వంలో నడుస్తుంది. 2000 నుంచి పఠాన్ కోటను చేస్తున్న ఈ శిబిరం లష్కరే కీలక కేంద్రం. 250 మందికి శిక్షణ సౌకర్యాలతో, జీపీఎస్, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగంపై శిక్షణ ఇస్తుంది. హాఫీజ్ సయీద్ తరచూ ఇక్కడ కొత్త ఉగ్రవాదులను స్వాగతిస్తాడు. పాక్ ఐఎస్ఐ, సైన్యం ఈ కేంద్రానికి ఆయుధాలు సమకూరుస్తాయి.సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న ఈ శిబిరం 50 మందికి శిక్షణ సౌకర్యాలను కలిగి ఉంది. మోహద్ ఇర్ఫాన్ ఖాన్ నేతత్వంలో, 1995లో జమ్మూలో వరుస పేలుళ్లకు ఈ కేంద్రం బాధ్యత వహించింది. నివాస భవనాలతో చుట్టుముట్టబడిన ఈ శిబిరం దాడులకు ప్రణాళికలు రచిస్తుంది200 మందికి శిక్షణ సౌకర్యాలతో ఈ క్యాంపస్ పర్వత యుద్ధ తంత్రాలపై శిక్షణ ఇస్తుంది. సయ్యద్ సలాహుద్దీన్ నేతత్వంలో, బోర్డర్ యాక్షన్ టీమ్, స్నైపింగ్ టెక్నిక్‌లు నేర్పిస్తారు. ఆయుధాలు, ప్రచార సామగ్రి పెద్ద ఎత్తున నిల్వ చేస్తారు.జైషే మహ్మద్ యొక్క మరో కీలక శిబిరం, ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ నేతత్వంలో నడుస్తుంది. పాక్ ఎస్ఎస్‌జి కమాండోలు ఇక్కడ శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు రవాణా కేంద్రంగా పనిచేస్తుంది.పాకిస్థాన్‌లోని ఈ శిక్షణ శిబిరాలు భారత్‌పై ఉగ్రవాద దాడులకు కేంద్ర బిందువులుగా పనిచేస్తున్నాయి. జైషే, లష్కరే, హిజ్బుల్ సంస్థలు ఈ కేంద్రాల ద్వారా శిక్షణ, ఆయుధాలు, సొరంగాల నెట్‌వర్క్‌లను ఉపయోగిస్తూ భారత భద్రతకు సవాల్ విసురుతున్నాయి. ఈ శిబిరాలను నిర్మూలించడం ద్వారా మాత్రమే ఉగ్రవాదాన్ని అరికట్టడం సాధ్యం.

## గాలి జనార్ధన రెడ్డి ఓవర్...

## నెక్స్ట్ ఎవరు...

హైదరాబాద్, మే 8 ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష పడింది. 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి సిబిఐ కోర్టు తుది తీర్పును వెల్లడించింది. జనార్ధన్ రెడ్డితో సహా ఐదుగురిని దోషులుగా నిర్ధారించింది. ఏడు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. అయితే పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ.. పోగేసిన సంపదతో పోలిస్తే ఇది చాలా చిన్న శిక్ష. కానీ భారత శిక్షాస్మృతి ప్రకారం ఆయనకు ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇటీవల సిబిఐ కేసులలో తుది తీర్పు రావడం అరుదు. కానీ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వస్తున్న గాలి జనార్ధన్ రెడ్డికి ఈ స్థాయిలో శిక్ష పడడం అనేది నిజంగా షాకింగ్ ఇచ్చే అంశమే. ముఖ్యంగా ఇది గాలి జనార్ధన్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి షాకింగ్ పరిణామమే. ఇప్పుడు అందరి చూపు జగన్మోహన్ రెడ్డి సిబిఐ కేసులపై పడింది.గాలి జనార్ధన్ రెడ్డిపేరుకే కర్ణాటక బిజెపి నేత. ఆయన ఎప్పుడూ ఏపీ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటారు అని ఒక పేరు ఉంది. జగన్మోహన్ రెడ్డిని తన సొంత సోదరిగా చెప్పుకుంటారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిని తండ్రిగా భావిస్తారు. అయితే ఓబులాపురం మైనింగ్ కేసులు నమోదైన తరువాత గాలి జనార్ధన్ రెడ్డి తనకు ఎవరో తెలియదని జగన్ తప్పించుకున్నారు. అయితే సగటు రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి వారిద్దరి మధ్య ఉన్న బంధం తెలుసు. ఓబులాపురం మైనింగ్ అనుమతులు ఏ ప్రభుత్వంలో వచ్చాయి అన్న విషయం కూడా అందరికీ విధితమే. జనార్ధన్ రెడ్డి తనకు ఎవరు తెలియదు అన్నంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో మాత్రం లేరు.వాస్తవానికి 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవకపోతే.. గాలి జనార్ధన్ రెడ్డితో కలిసి పొలిటికల్ ప్లాన్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పటికే గాలి బ్రదర్స్ యువజన, శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని పెట్టారు. తేడా వస్తే గ్రేటర్ రాయలసీమ ఉద్యమం చేసి.. బళ్లారి ని కూడా కలిపి సొంత రాష్ట్రంగా ఏర్పాటు చేయించాలని ప్లాన్ చేశారు. అయితే 2019లో బిజెపి అజేయమైన శక్తిగా మారింది. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అందుకే గాలి జనార్ధన్ రెడ్డి తన పార్టీని బిజెపిలో విలీనం చేశారు. మళ్లీ పార్టీ పెట్టారు. మరోసారి కూడా బిజెపిలోనే విలీనం చేశారు. అయితే ఇప్పుడు బిజెపిలో ఉన్నా.. గాలి జనార్ధన్ రెడ్డికి మాత్రం అక్రమ మైనింగ్ కేసులో శిక్ష పడడం జగన్మోహన్ రెడ్డి లాంటి వారికి ఆందోళన కలిగిస్తోంది2011లో అక్రమాస్తుల కేసుల్లో అరెస్ట్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. అత్యంత క్లిష్టమైన కేసుగా సిబిఐ అభివర్ణించింది. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా చివరకు గాలి జనార్ధన్ రెడ్డికి శిక్ష తప్పలేదు. ఇప్పుడు జగన్మోహన రెడ్డి అక్రమాస్తుల కేసులో అన్ని కళ్ళ ఎదుట కనిపిస్తున్నాయి. పైగా రాజకీయ ప్రత్యర్థులు స్ట్రాంగ్ అయ్యారు. వారికి కేంద్రం అండదండలు ఉన్నాయి. కచ్చితంగా గాలి జనార్ధన్ రెడ్డి కేసును పరిగణలోకి తీసుకుంటే మాత్రం.. జగన్మోహన్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆపరేషన్ సింధూర్... కంటిన్యూ...

న్యూఢిల్లీ, మే 8, (న్యూస్ పల్స్) ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు భారతదేశం ఇచ్చిన సందేశం కేవలం ప్రారంభం మాత్రమే. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్, పీఓకేలో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. ఈ దాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడితో పాకిస్తాన్‌గ్గ్భాంతికి గురైంది. అయితే, మిషన్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ పై పొంచి ఉన్న ప్రమాదం ఇంకా తప్పలేదని స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ 2.0 లో ఏదైనా జరగవచ్చు.ఉగ్రవాదాన్ని ఆశ్రయించే వారికి ఎలాంటి ఉపశమనం లేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. అయితే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇప్పటికీ మౌనంగా ఉన్నారు. భారతదేశం ఈ చర్య ద్వారా, పాకిస్తాన్ రాజకీయ, సైనిక నాయకత్వంపై ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది.భారతదేశం ఇప్పుడు కేవలం రక్షణ విధానంపైనే కాకుండా దాడి వ్యూహంపై కూడా పనిచేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌కు ప్రతిస్పందనగా మొదట ఉరి, తరువాత పుల్వామా, తరువాత బాలకోట్, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్. ఇదంతా భారతదేశం మారిన సైనిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి, ఉగ్రవాద కర్మాగారం తన నేల నుండి పనిచేయలేమని, దానిని పనిచేయడానికి అనుమతిస్తే ఫలితం కేవలం ఖండించడం మాత్రమే కాదు, బలమైన సైనిక ప్రతిస్పందన కూడా అవుతుంది.ఈసారి పాకిస్తాన్‌ను ఒంటరి చేసే వరకు అంగీకరించబోమని భారతదేశం పూర్తి మూడ్‌లో ఉంది. అదే సమయంలో, బలూచ్‌లు పాకిస్తాన్ ప్రభుత్వంతో ఏమాత్రం సంతోషంగా లేరు. ఇది మాత్రమే కాదు, అక్కడి స్థానిక పోలీసులు కూడా ప్రభుత్వం, సైన్యం చర్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, పాకిస్తాన్ భూభాగాన్ని రెండు భాగాలుగా విభజించడానికి భారతదేశానికి ఇది ఒక సువర్ణావకాశం. ఏదైనా దేశం భారతదేశం వైపు కళ్ళు ఎత్తడానికి ధైర్యం చేస్తే, భారత సైన్యంలోని ప్రతి సైనికుడు మహాకాళుడి ఉగ్ర రూపాన్ని స్వీకరించడం ద్వారా దాని స్వంత భాషలో దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడనే బలమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి పంపుతుంది.బలూచిస్తాన్ పాకిస్తాన్‌కు చాలారోజులుగా కొరకరాని కొయ్యగా మారింది. దానిని ప్రపంచ దృష్టి నుండి దాచిపెడుతుంది. అయితే, ఆపరేషన్ సింధూర్ 2.0 లో, పాకిస్తాన్‌ను ఒకదానికొకటి వేరు చేయడం ద్వారా ఈ బాధాకరమైన అంశాన్ని పరిష్కరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ 2.0 లో 1971 యుద్ధం మాదిరిగానే బలూచిస్తాన్‌ను వేరు చేయడానికి భారతదేశం ప్రణాళిక వేయవచ్చు. దీని వలన ప్రపంచం మొత్తం భారతదేశం శక్తిని గుర్తిస్తుంది. పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న చైనా, టర్కీ వంటి దేశాలు కూడా పూర్తిగా మౌనంగా ఉండిపోయాయి. కాబట్టి పాకిస్థాన్ ప్రజలకు ఈ విషయాన్ని గ్రహించడం చాలా ముఖ్యం.

## కొనుగోలు కేంద్రాలలో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మే 08 :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల, కొత్తూరు,నెల్కి వెంకటాపూర్, మోదెల,చందారం,దౌడెపల్లి,పాత కొమ్ముగూడెం,కొత్త కొమ్ముగూడెం, గంపలపల్లి,తిమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు,నీడ,ఓ ఆర్ ఎస్ సౌకర్యాలు కల్పించడంతోపాటు అవసరమైన గోనె సంచులు,టార్పాలిన్లను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని,రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని,అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ,సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు స్థానికంగా మరింత వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని,ఈ క్రమంలో పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెల రోజుల్లో టాయిలెట్స్ నిర్మించాలి
## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 8(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరి టాయిలెట్స్ నిర్మించాలనీ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,మిషన్ భగీరథ,విద్య,వైద్య ఆరోగ్య,మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. టాయిలెట్స్ లేని పాఠశాలల్లో తప్పని సరిగా నిర్మించాలన్నారు. టాయిలెట్స్ నిర్మాణాలు ఒక నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులు 40 మంది అబ్బాయిలకు ఒక టాయిలెట్,30 అమ్మాయిలకు ఒకటి టాయిలెట్ లెక్కన విద్యార్థుల సంఖ్య ప్రకారం నిర్మించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో వంట గది, ప్రహరీ గోడ నిర్మాణం చేయాలన్నారు. గ్రామాల్లో సీసి రోడ్స్ పూర్తి చేయాలి,గురుకుల పాఠశాల,కళాశాలలో వాటర్ ట్యాంక్ ను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గురుకుల విద్యా సంస్థలకు , అంగన్వాడి కేంద్రాలకు మిషన్ భగీరథ నీరు తప్పని సరిగా సరఫరా చేయాలన్నారు,



త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని,మౌలిక వసతులు సదుపాయాలు కల్పించాలన్నారు. వివిధ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అధికారులు పాఠశాలకు వచ్చినపుడు స్థానిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలలో గ్రామ పంచాయతీలు భవనాలు నిర్మించాలన్నారు. గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల భవనాలు నిర్మించాలన్నారు. అంగన్వాడి అధికారులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి తనికి చేయాలన్నారు. సి డి పి ఓ,లు సూపర్ వైజర్ల తో సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి పంచాయతీ అధికారి సాయి బాబా, పిడి డిఆర్డిఏ జ్యోతి వైద్య అధికారినీ గాయత్రి దేవి ,ఏ ఈ,డి, ఈ లు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొత్తూరు గ్రామములో అనుమతి లేని రిసార్ట్, శేషాద్రి గార్డెన్లపై చర్యలేవి.
## చోద్యం చూస్తున్న అధికారులు.


గ్రామపంచాయితి కార్యాలయము పొత్తూరు
మం॥ ఇల్లంతకుంట జి.రాజన్న సిరిసిల్ల

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లెందుకుంట మండలం పొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో పకృతి రిసార్ట్, శేషాద్రి గార్డెన్లు అక్రమ నిర్మాణం జరిగి ఉన్నాయి. ఇట్టి అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేవని స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణమైన ఈ రిసార్ట్ లో రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలతో పాటు, డిజె సౌండ్లు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇల్లంతకుంట మండల కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరం, కూత వేటు దూరంలోనే కందికట్కూరు ప్రముఖ ఎల్లమ్మ దేవాలయం ఉన్న అధికారులకు అక్రమ నిర్మాణాలు కనబడడం లేదా అని మండల ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇట్టి రిసార్ట్ లో స్విమ్మింగ్ పూల్ కూడా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించడంతోపాటు, కనీసం సెక్యూరిటీ లేకుండా మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న పట్టించు కొనే ప్రభుత్వ అధికారులు. లేరా అని ఇల్లంతకుంట మండల ప్రజలు తీవ్ర విస్మయాన్ని వ్యక్తపరుస్తున్నారు. గతంలో మండలంలోని ఓ గ్రామంలో అక్రమ నిర్మాణం చేపట్టారని మాజీ సర్పంచ్ కు చెందిన ఇంటిని కూల్చేసిన అధికారులు, మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రిసార్ట్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడం పట్ల ఏదన్న రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందా..? లేదంటే అధికారులకు ముడుపులు ముట్టాయేమో అని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఇట్టి అక్రమ నిర్మాణాలపై పూర్తి విచారణ చేసి చట్టారీత్యా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్. ఆది.

### ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.
### రైతుల పేరుతో రాజకీయాలు మానుకోవాలి.
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 19, లక్షల 99 వేల రూపాయల విలువ గల53 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, ద్వారా ఎల్ ఓ సి ల ద్వారా ఇప్పటివరకు 20 కోట్ల పైచిలుకు రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.

పేదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. గత ప్రభుత్వంలో అసలు ఎల్ ఓ సి అంటేనే తెలియదని ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడేలా అనేక మందికి ఎల్ఓసి లను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.

ఇప్పటికే వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరంగా పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని వేములవాడ నియోజకవర్గ ప్రజలకు వైద్యం పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతనంగా రుద్రంగి మండల కేంద్రంలో 1 కోటి43 లక్షల రూపాయలతో,ఫాజుల్ నగర్ గ్రామంలో 1 కోటి43 లక్షలతో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు.

వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుంది అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు.

వర్షం పడి తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా కొనుగోలు చేస్తామన్నారు. కొందరు కావాలని రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకుంటే ఇంటర్మీడియట్ గోదాంలో ధాన్యాన్ని నిల్వ చేసామన్నారు.

వారం పది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ప్రతిరోజు అధికారులతో, రైతులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామన్నారు. రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు.

బి ఆర్ ఎస్ హయాంలో 2021-22 లో6 తేదీ మే వరకు 1215 మెట్రిక్ టన్నులు,2022-23 లో మే వరకు 32,915 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, ప్రజా ప్రభుత్వంలో 2023-24 ఆరవ తేదీ మే వరకు91,560 మెట్రిక్ టన్నుల ధాన్యం,2025 ఇప్పటివరకు మే ఆరో తేదీ వరకు 11,2405 మెట్టుకు టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

రైతులు తేడాను గమనించాలన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేవంత్ రెడ్డి రైతును రాజుగా చేయాలని ముందుకు పోతున్నాం అన్నారు.

కొన్ని విషయాలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు అన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పద్ధతి ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి చేస్తున్నమన్నారు. మీరు అందించే సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతున్నామన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలను పగడ్బందీగా నిర్వహించాలీ :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ


**లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు**
**ఫేయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ**
**జూనియర్ కళాశాలల అడ్మిషన్స్ పెంచాలి**
**ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే-08: (ప్రజాబలం ప్రతినిధి)** సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ 2025 ఫలితాల విశ్లేషణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్స్, కళాశాలలో మౌలిక వసతులు కల్పన, రవాణా ఏర్పాట్లు, విద్యార్థుల సంక్షేమం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పోలీసు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉతీర్ణత శాతం పెంచాలని అన్నారు. గత 10సంవత్సరాలలో ప్రశ్నా పత్రాలలో వచ్చిన ముఖ్యమైన పాఠ్యాంశాలను అభ్యాసన చేయించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాఫ్, లెక్చరర్ కు కళాశాలలో జరిగే అడ్మిషన్స్ పై లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల సాధించిన మెరుగైన ఫలితాలు, మన దగ్గర ఉన్న నాణ్యమైన లెక్చరర్స్ వసతులను వివరిస్తూ అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. కళాశాలల అనుమతులు, అఫిలేషన్ రెన్యూవల్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమీప రోడ్ల నుంచి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజా మనోహర్ రావు, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి భారతి, విద్యా, ఫైర్ శాఖల అధికారులు, ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 8** వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు కడుపునొప్పితో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జమ్మికుంట నందు సంప్రదించగా డాక్టర్ కార్తీక్ రెడ్డి చూసి స్కానింగ్ నిర్వహించగా కడుపునందు అసాధారణంగా 28 సెంటీమీటర్ల అతిపెద్ద కణితి ఉన్నట్లుగా గుర్తించినారు. సదరు వృద్ధురాలికి శస్త్ర చికిత్స చేసి ఆ యొక్క కణితి ని విజయవంతంగా తొలగించారు కణితి యొక్క బరువు 3.6 కిలోలుగా ( లార్జ్ అవేరియంన్ టూమర్ ) గుర్తించారు. ఇట్టి శస్త్ర చికిత్స ని డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ టీం, యాజమాన్యం అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించినందుకు వృద్ధురాలి కుటుంబీకులు సంతోషం వ్యక్తపరుస్తూ డాక్టర్ కు హాస్పిటల్ యాజమన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మే 8** బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు సందర్భంగా దేశిని కోటి ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పొన్నం ప్రభాకర్ పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగారని, కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్ లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడు నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ పే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ అమలు కోసం నిరంతరం పోరాడుతున్నా వ్యక్తి పోన్నం ప్రభాకర్. అలాంటి గొప్ప నాయకుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న .మారెపల్లి బిక్షపతి . ఎలగందుల స్వరూప శ్రీహరి, పిట్టల శ్వేత రమేష్,పొనగంటి సారంగం, దిడ్డి రామ్మోహన్,కుదాడి రాజన్న. గోల్లి పుల్లమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మరి రాంరెడ్డి. పంజాల అజయ్, ముద్దమల్ల రవి పోతుల శ్రీనివాస్ అశోక్ రాజ్ కుమార్ శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు ఎండి సజ్జు పాతకాల రమేష్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

## పలు సమస్యలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వేములవాడ బార్ కార్యవర్గం.

### సానుకూలంగా స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గం గురువారం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు, ఫస్ట్ అడిషనల్ కోర్టు, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టుకు బదిలీ చేయుట, కోర్టు బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం, తదితర అంశాలపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని మాధవి, జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి రాధిక జస్వాలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి రాజన్న లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్దన్, లైబ్రరీ సెక్రెటరీ పంపరి శంకరయ్య, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, మైలార్ న్యాయవాదులు జక్కుల పద్మ, తమ్మిరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భర్త, వైసీపీ నేత హత్య కేసు పదకొండు మందికి యావజ్జీవ కారాగారశిక్ష

కర్నూలు వైసీపీ నేత పత్తికొండ మాజీ ఇన్చార్జ్ చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మొత్తం 16 మంది నిందితుల్లో 11 మంది నిందితులకు యావజ్జీవ శిక్ష విధించింది. ఐదుగురిని నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం.. గురువారం 11 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కర్నూలు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు.

మరోవైపు కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు..

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసమే రాజీవ్ యువవికాసం

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 08 :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో రెవెన్యూ ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి,జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం,జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి జనార్ధన్లతో కలిసి రాజీవ్ యువ వికాసం అక్షరాస్యత (నిల్ఫ్), ఎస్.ఎస్.సి. ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు ఆర్థిక రుణ సదుపాయం కల్పించి ఉ పాధి పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని,ఈ క్రమంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమంలో జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసుకొని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి.వార్షిక పరీక్షా ఫలితాలలో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని,ముందుముందు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో, అత్యాచార కేసుల గురించి అంగన్ వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం

## ముఖ్య అతిధిగా హాజరైన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.యల్.యస్.ఎ శ్రీమతి సౌజన్య




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 8(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి: ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం గురువారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం నందు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అంగన్ వాడీ టీచర్లకు పోక్సో, అత్యాచార కేసుల భారిన పడటం, దాని వలన కలిగే పరిణామాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగందని భరోసా నోడల్ అధికారి అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రకాల సేవలను ఒకే గొడుగు క్రింద అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోక్సో, అత్యాచార కేసు నమోదు మొదలుకొని, వారి సమస్యకు పరిష్కారం చూపే దిశగా భాదితురాలి వెన్నంటి ఉంటూ, మెడికో, లీగల్ సేవలను అందిస్తూ.., భరోసా సిబ్బంది వారికి న్యాయం జరిగేవిధంగా కృషి చేయడం జరుగుతుంది అన్నారు,వేసవి సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్లకు ప్రభావితమై ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్స్ వంటి సామాజిక మాధ్యమాల అపరిచితులతో పరిచయాలు ఏర్పడి పోక్సో అత్యాచారాలకు గురి అయ్యే అవకాశం ఉంటుందని, గ్రామాలలో ప్రజలకు అతి దగ్గరగా ఉండే అంగన్ వాడీ టీచర్ లుగా పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉండి అన్నారు,అనంతరం అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్/ బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంభందిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికల పై జరిగే లైంగిక దాడులన్నీటిని పోక్సో కేసులుగా పరిగణించడం జరుగుతుందని, పోక్సో కేసులుగా అరికట్టడానికి గ్రామ,గ్రామాన విలేజ్ కమిటీ మీటింగ్స్ నిర్వహించి, అవగాహన కలివించాలని అంగన్ వాడీ టీచర్లకు సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథోరిటీ శ్రీమతి సౌజన్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడబ్ల్యూఓ లలిత కుమారి, డీసీపీఓ రత్నం, భరోసా కో–ఆర్డినేటర్ దేవలక్ష్మీ, భరోసా సిబ్బంది, సిడిపిఓ లు సుమారు 400 మంది అంగన్ వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 08 :** సెటిల్మెంట్,భూరికార్డుల కమీషనర్ %c% డైరెక్టర్ ఆఫ్ సర్వే ఆదేశాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీ-సేవ కేంద్రాల ద్వారా ఈ నెల 17వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో 50 రోజుల శిక్షణ ఉంటుందని తెలిపారు.ఇంటర్మీడియట్లో గణితంలో 60 శాతం మార్కులు సాధించినవారు, ఐ.టి.ఐ./డ్రాఫ్ట్ మెన్ (సివిల్)/డిప్లొమా (సివిల్)/ బి.టెక్ (సివిల్) సమాన అర్హత గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఓ.సి. అభ్యర్థులు 10 వేల రూపాయలు, బి.సి. అభ్యర్థులు 5 వేల రూపాయలు,ఎస్.సి.ఎస్.టి.అభ్యర్థులు 2 వేల 500 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, వివరాలకు 9676993237, 9848163493 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# జలమండలి నీటి వ్యాపారం.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 మే 2025** గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ నాయకులు గురువారం రోజున పుప్పాలగూడ లోని బయూత్ కాలనీ పరిసర ప్రాంత ప్రజలను కలుసుకొని స్థానిక సమస్యల సేకరణలో భాగంగా: జలమండలి లైన్ మెన్ లు ఇష్టారాజ్యంగా మంచినీటి సరఫరా వేళా పాల లేకుండా చేస్తూ అడిగితే పైనుండి నీరు సరిగా రావడం లేదని తెలుపుతూ, అధికారులేమో ప్రజల వద్ద డబ్బులు వసూలు చేసి నీటి అమ్మకానికి ట్యాంకరులు సరఫరా గావిస్తూ వ్యాపారం చేస్తున్నారని, వేసవి మూలంగా బోరింగులలో నీటిమట్టం లేనందువలన గత్యంతరం లేని పరిస్థితిలో ప్రైవేట్ ట్యాంకర్ల యజమానులు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని అల్లాడి పోతున్నారు. ఖాళీ స్థలం ప్లాటులతో పాటు వీధులన్నీ కుప్పి తొట్టి మాదిరి చెత్తా చెదరంతో ఉండడం, ప్రక్కనే పారుతున్న పందెంవాగు దుర్వాసన భరించ లేకుండా ఉంటుందనీ, దోమల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామనీ, పందెంవాగు నాలపై కొంత మేర డోమ్ రూపంలో సిమెంట్ కట్టడం జరిగినదనీ విస్తుపోతు తరతమ బేధం లేకుండా అందరికీ సమన్యాయం చేస్తూ పందెంవాగు నాలపై డోమ్ కట్టడం చేసినట్లయియితే ప్రజలకు ఎంతో కొంత మేలుచేసిన వారౌతారని తద్వారా స్థానికులు దుర్వాసన నుండి విముక్తిపొంది దోమల బెడద పాలు కాకుండా ఆరోగ్యాలను కాపాడాలనీ తెలియ చేసినారు. ఇక్కడ మొత్తంగా విద్యుత్ సరఫరా సరిగా లేదని పై పెచ్చు వీధి దీపాలు అసలు వెలగడం లేవని చిమ్మ చీకటిలో పిల్లలు పెద్దలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సాధ్యమైనంత త్వరగా ప్రజా సౌకర్యార్థం ఉపశమనం కలిగించాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, భాను చందర్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, రమణ మూర్తి, బాబు రావులు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు.





**ప్రజాబలం ప్రతినిధి తేది. 8. 5. 2025. ములుగు జిల్లా.**

సి ఎస్ ఆర్ లో భాగంగా ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి కి 20 లక్షల విలువ గల ఎముకల విభాగానికి చెందిన ఆపరేషన్ సి ఆర్మ్ మెషిన్, ఓట్ లైట్, ఫ్రాక్చర్ టేబుల్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ చేసిన గొప్ప పనిని అభినందించారు. భవిష్యత్తులో ఆసుపత్రికి ఉపయోగపడే ఇటువంటి మంచి పనులు చేయడానికి ముందుకు రావాలని సంస్థ ప్రతినిధులను కోరారు.

ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ జగదీష్ , ఇసిఐఎల్ ప్రతినిధులు సి. మురలిధర్, %జుణ (ఘ్రా ఢ వాణ, జుూణ ఢ ఎ=), %సుధన్షు కుమార్, ఎడ్ (ఫైనాన్స్),రంజన్ శ్రీవాస్తవ, %ఖా+వీ% (ఫైనాన్స్) డాక్టర్ పి వేణు బాబు, %జమీా ఢ వాణ+వీ, %ఎ రామకృష్ణ, %ంఎ- ఫ్రతీ%, డి షిరిషా, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి,ఎం కుమార్, యూనియన్ ప్రతినిధి ఎ సాంబా మూర్తి, కార్పొరేట్ ప్రభుత్వ జనరల్ ఆ సుపత్రి డిపార్ట్మెంట్, డాక్టర్లు డాక్టర్లు, వినయ్, శాంతి, బిక్షపతి, బింగి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ పనితీరును కనపరిచిన అధికారులకు అవార్డు అందజేత.



**ప్రజాబలం ప్రతినిధితేదీ. 8-5-2025.ములుగు జిల్లా.** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో పేదరికం నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన సొసైటీ లో ఉత్తమ పని తీరును కనపరిచిన ములుగు జిల్లా సెర్ఫ్ అధికారులకు ప్రభుత్వం అవార్డు అందజేసింది.

గురువారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఇన్చార్జి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారిసంపత్ రావు అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు 2024 ఆర్థిక సంవత్సరంలో 226 కోట్లకు గాను 235 కోట్లను అందించేందుకు గాను రాష్ట్ర స్థాయి లో ఉత్తమ స్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు అందించడం జరిగిందని అన్నారు. ఎస్ హెచ్ జి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సంబంధిత అధికారులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రానున్న రోజులలో సంబంధిత అధికారులు ఉత్తమ పనితీరును కనపర్చాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్ఫ్ సీఈవో డి. దివ్య, ములుగు జిల్లా అదనపు డిఆర్డిఓ జి. బాలస్వామి, జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి శవం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 8 ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని చౌటకూర్ మండలం చౌటకూర్ గ్రామ శివారులోనీ చేరువువద్ద వేపచెట్టు కింద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం నిద్రిస్తూ, చనిపోయినట్టుగా ఉన్నదని,అతని వయసు అందాజా 65,నుండి 70, సంవత్సరాలు ఉండవచ్చని, అతడిని ఎవరైనా గుర్తించినచో ఈ క్రింది నెంబర్లకు తెలియజేయ గలరని పుల్కల్ ఎస్సై క్రాంతికుమార్ పాటిల్ తెలిపారు, ఎస్సై పుల్కల్ 8712656754, 8712656723,.....

# నేడు కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**ఖమ్మం ప్రతినిధి మే 8 (ప్రజాబలం)** ఖమ్మం ఇండిపెండెంట్ ఎంపీ గా కంటెస్టెడ్ చేసిన అభ్యర్థి మహ్మద్ రసూల్ ఈనెల తొమ్మిదో తారీఖున తల్లాడ లో జరిగే కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారు ఈ సందర్భంగా ఖమ్మం ఇండిపెండెంట్ ఎంపీగా పోటీ చేసిన మహమ్మద్ రసూల్ భారీ కార్ల ర్యాలీతో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తాత మధు ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మిత్రులు బంధువులు కార్యకర్తలు తో కలిసి జాయిన్ అవుతున్నారు ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ చేసిన పథకాలు వలన ప్రజలు మంచిగా ఉన్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు ఇబ్బంది కలుగుతున్నారని గత ప్రభుత్వం చేసిన పనులకు ఆకర్షితునై కేటీఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో జాయిన్ అవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో దరిపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (మే 8 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల పరిధిలోగల దేవునూర్ లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతు వేదికలో (పిఎసిఎస్) ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వట్టిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి మాట్లాడుతూ, రైతులు మధ్య దళారులకు బలికాకుండా( ఎం ఎస్ పి) మద్దతు ధరకే అమ్ముకోవాలని అన్నారు, రైతులు ఈ అవకాశాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా సద్వినియోగం చేసుకోవాలని కూడా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో (ఏఎంసి) చైర్మన్ శ్రీమతి కొప్పుల శేషారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లచెరువు కచోర్ రావు, వట్టిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ పాటిల్, వట్టిపల్లి ఏఎంసీ డైరెక్టర్ దిగంబర్ రావు,గ్రామ అధ్యక్షులు అయ్యాద్ అలీమ్, మాజీ సర్పంచ్ నరసింహులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమ్మరి బసవరాజ్, ఎక్స్ ఎంపీపీ పత్రి విట్టల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాషా పటేల్, శ్రీశైలం పటేల్, దుద్యాల పిఎసిఎస్ కార్యదర్శి శ్రీకాంత్, ఏవో శ్రీనివాస్ రెడ్డి రైతులు పాల్గొన్నారు...

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 08 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా రవాణా శాఖ మంత్రి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక గెస్ట్ హౌస్ నిర్వహించిన లక్షెట్టిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు తదనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు బ్రేడ్ పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,డీసీసీ అధ్యకరాలు సురేఖ ఆదేశాల అనూషరం తెలంగాణ ఉద్యమంలో ఎంపీగా వున్నపుడు తన స్వరాన్ని కాంగ్రెస్ అధిష్టానానికి ఎదురుగా వెళ్లి వినిపించి తెలంగాణ కావాలని పోరాడినటువంటి వ్యక్తి ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ అని, తెలంగాణ బిల్లు రావడానికి క్రియాశీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అని,విజయానికి పొంగిపోని నైజం ఓటమికి కృంగిపోని మనస్తత్వం.అన్నా అంటే నేనున్నా అంటూ ప్రజల ముందు ఉండే నాయకుడు పొన్నం ప్రభాకర్ అని వారికీ మా లక్షెట్టిపేట కాంగ్రెస్ పార్టీ తరుపున మరో సారి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు అని తెలిపారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,మండల అధ్యక్షుడు పింగళి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,సీనియర్ నాయకులు పూర్ణ చెందర్,బియ్యల తిరుపతి, నలిమేలా సత్తన్న,ముత్తె సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నలిమేల రాజు,మాజీ కౌన్సలర్ సురేష్ నాయక్,గుండ శ్రీనివాస్, సూరం చంద్రమౌళి, గుత్తికొండా శ్రీధర్, నవాబ్,హాజీ,గోపతి రమేష్,వెంకటస్వామి గౌడ్, పెండ్యాల దేవేందర్ రెడ్డి, చందు,గొల్ల కాంతయ్య, పెట్టాం శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

# డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు

11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం

90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు

రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహా తుమ్మల పొంగులేటి







**ఖమ్మం ప్రతినిధి మే 08 (ప్రజాబలం) ఖమ్మం** మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు గురువారం డిప్యూటీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహా, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024-25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు 22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డిప్యూటి సీఎం తెలిపారు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయ బోతున్నామని అన్నారుఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టేందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు

రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు.

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నీటి ఎద్దడితో ఇబ్బందులు



**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా తేదీ: 08.05.2025**రాష్ట్రంలో పలు జిల్లాల్లో నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నట్లు, గ్రౌండ్ వాటర్ లెవెల్స్ తగ్గిపోవటం, తీవ్రమైన ఎండల వలన నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మరియు నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు గైకొని నీటి సరఫరా చేపట్టి ప్రజలను ఆదుకొనుటకు గాను తెలంగాణా ప్రభుత్వం SSBM (G) పథకంలో భాగంగా ప్రతీ జిల్లాకు DSBMMCల జిల్లా చైర్మన్%ఉ% కలెక్టర్ గారలకు గౌరవ పంచాయతిరాజ్ & గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా మంతివర్యులు మరియు గౌరవ కమీషనర్(పం.రా&గ్రా.ఉ) గారలు జిల్లాకు రూ.ఒక కోటి చొప్పున నిధులు విడుదల చేయబడినవి.

అట్టి రూ. 1,00 కోటి నిధులను ములుగు జిల్లాలో శ్రీమతి ధన్నసరి అనసూయసీతక్క, గౌరవ పంచాయతిరాజ్ & గ్రామీణఅభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా మంతివర్యులు మరియు గౌరవ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గారల ఆదేశములను పురస్కరించుకుని జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టుటకు మరియు నీటికొరత నివారించుటకు గాను వినియోగించుకొనుటకు గాను ఆదేశములు జారీ చేయబడినవి.

ములుగు జిల్లాలోని (10) మండలాలు, (174) గ్రామ పంచాయతీలు, (541) ఆవాస ప్రాంతాలు మరియు గొత్తికోయ ఆవాస ప్రాంతాల నందు అవసరమైన నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టటం జరుగుచున్నది.

ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో వాటర్ పైప్ లైన్ లీకేజీలు, పాత పైపులైన్ల స్థానంలో కొత్త పైపులైన్లు వేయటం, నీటి లభ్యత లేని ప్రాంతాల్లో బోర్ వెల్స్ ఏర్పాటు చేయటం, బోర్ వెల్స్ మరమ్మతు చేయటం, నీటి లబ్యత లేని ప్రాంతాల్లో సింటెక్స్ ట్యాంకర్స్ ఏర్పాటు చేయటం, వాటర్ బబ్బుల్స్ ద్వారా త్రాగునీటిని అందించటం జరుగుచున్నది.

ములుగు మండలం గ్రామ పంచాయతి సర్వాపురం పరిధిలోని గొత్తికోయ ఆవాస ప్రాంతంలో సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగునీటి సరఫరా చేయటం జరుగుతుంది.

ఏటూరునాగారం మండలం కోయగూడ గ్రామ పంచాయతి పరిధిలోని కొమరంభీం నగర్ గొత్తికోయ ఆవాస ప్రాంతము మరియు గ్రామ పంచాయతి అల్లంవారిఘణపూర్ పరిధిలోని గుండెంగవాయి ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి, నల్లాలు బిగించి త్రాగునీటి సరఫరా చేయుచున్నాము.

గోవిందరావుపేట మండలం గ్రామ పంచాయతి కర్లపల్లి పరిధిలోని బూడిదగడ్డ ఆవాస ప్రాంతము నందు వాటర్ బబ్బుల్స్ ద్వారా నీటి సరఫరా చేయుచున్నాము. నీటి లభ్యత లేని టేకులకుంట గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సమీప వాగులో ఉన్న బోర్ పాయింట్ నందు 1.5 HP మోటార్ ఫిట్టింగ్ చేసి, పైపులైన్ ద్వారా ప్రజలకు చేరువగా నల్లా ఏర్పాటు చేసి, త్రాగునీటిని అందిచటం జరుగుచున్నది. గ్రామ పంచాయతి చల్వాయి పరిధిలోని జారుడుబండ గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. అదేవిధంగా ఏలాంటి నీటి లభ్యత లేని కన్నాయిగూడెం ఆవాస ప్రాంతములో వాటర్ బబ్బాల్స్ ద్వారా త్రాగునీటి సరఫరా అందించటం జరుగుచున్నది.

కన్నాయిగూడెం మండలం గ్రామ పంచాయతి చింతూరు పరిధిలోని కొయ్యూరు గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము.

వెంకటాపూర్ మండలం గ్రామ పంచాయతి బూరుగుపేట పరిధిలోని ఊట్ల గొత్తికోయ ఆవాస ప్రాంతము నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. గ్రామ పంచాయతి వెంకటాపూర్ పరిధిలోని తొర్రచింతలపాడు ఆవాసప్రాంతం నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగునీటిని అందిస్తున్నాము. రోల్ బండ ఆవాస ప్రాంతం నందు సింటెక్స్ ఏర్పాటు చేసి ద్వారా త్రాగునీటిని అందిస్తున్నాము. గ్రామ పంచాయతి జవహర్ నగర్ పరిధిలోని మద్దిమడుగు ఆవాస ప్రాంతం నందు సింటెక్స్ ద్వారా త్రాగు నీటిని అందిస్తున్నాము.

ఎస్.ఎస్.తాడ్వాయి మండలం గ్రామ పంచాయతి బయ్యక్కపేట పరిధిలోని నీటి లభ్యత లేని నీలంతోగు గొత్తికోయ ఆవాస ప్రాంతం నందు వాటర్ బబ్బుల్స్ ద్వారా ఇంటింటికి (2) బబ్బుల్స్ ద్వారా త్రాగునీటిని అందజేయటం జరుచున్నది. ముసలమ్మపెంట గొత్తికోయ హ్యాబిటేషన్ నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగునీటి సరఫరా చేయుచున్నాము. గ్రామ పంచాయతి బీరెల్లి కొత్తగా బోర్ వేసి, మోటార్ బిగించి ఎంతో కాలం గా ఉన్న సమస్యని గౌరవ జిల్లా కలెక్టర్ గారి చొరవ తో పరిష్కారం చేయటం జరిగింది

మంగపేట మండలం గ్రామ పంచాయతి మంగపేట పరిధిలోని అంకంపేట పోచమ్మవాడ గొత్తికోయ హ్యాబిటేషన్ నందు సింటెక్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. గ్రామ పంచాయతి నిమ్మగూడెం పరిధిలోని రాళ్లగుంపు ఆవాస ప్రాంతం నందు బబ్బుల్స్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేయటం జరుగుచున్నది. గ్రామ పంచాయతి శనిగకుంట పరిధిలో బావి నందు గత కొన్ని సంవత్సరాలుగా పూడిక పేరుకపోయి ఉపయోగంలో లేని బావిని గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదెశముల మేరకు, సమస్య పరిష్కారానికి గాను సుమారు %=ం%. 4.75 లక్షలు ఖర్చు చేసి పూడిక తీసి త్రాగునీటికి ఉపయోగపడేలా సిద్దం చేయనైనది

వాజేడు మండలం గ్రామ పంచాయతి గుమ్మడిదొడ్డి పరిధిలోని హ్యాండ్ పంపు మరమ్మతు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. మురుమూరు గ్రామ పంచాయతీ లోని బిజినెపల్లి అవాస ప్రాంతంలో కరెంటు సమస్య ని పరిష్కారం చేసి త్రాగు నీటి సమస్య ని తొలగించడం జరిగింది

వెంకటాపురం మండలం గ్రామ పంచాయతి పాత్రాపురం పరిధిలోని ముకునూరు పాలెం గొత్తికోయ ఆవాస ప్రాంతం నందు నూతన బోర్ ఏర్పాటు చేసి త్రాగు నీటి సరఫరా చేయుచున్నాము. పాత్రపురం నందు రోటరీ బోర్ వేసి మోటార్ ద్వారా త్రాగు నీటి సమస్య ని పరిష్కారం చేయడం జరిగింది

గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రతి మండలానికి 3 సుబ్ మెరిజిబుల్ మోటర్లు ఒకటి 5%నూ%, ఒకటి 3%నూ%, ఒకటి 2HP DMFT నిధులు తో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు RwS డిపార్ట్మెంట్SE గారు, EE లు, De లు, AE లు,, జిల్లా పంచాయతీ అధికారి,మండల పంచాయతీ అధికారులు, AE ఎలక్ట్రికల్, పంచాయతీ కార్యదర్శులు తో టీ ఏర్పాటు చెయ్యడం జరిగింది. అంతేకాకుండా త్రాగు నీటి పై ఎటువంటి సమస్య ఉన్న త్వరగా పరిష్కారం చెయ్యడానికి గ్రామ స్థాయి లో గ్రీవెన్స్ రిజిస్టర్, మండల స్థాయి లో గ్రీవెన్స్ రిజిస్టర్ ద్వారా సమస్య లు పరిష్కారం జరుగుతుంది.

# విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేసవి సెలవుల్లో విద్యార్థుల నైపుణ్యాలను మరింత పదును పెట్టేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. సెలవులను సద్వినియోగం చేసుకుంటూ వారిలోని సామర్థ్యాలను వెలికి తీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివి విద్యార్థులకు వేసవి శిబిరాల నిర్వహణకు సమగ్ర శిక్ష అధికారులు కార్యచరణ రూపొందించారు. జిల్లాలోని 13 కేజీబీవీ లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వేసవి శిబిరం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి కేజీబీవీ లో ఏర్పాటు చేయడం జరిగింది.

ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమాలు ఉంటాయి ప్రస్తుతం 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిబిరంలో రెండు విభాగాల్లో శిక్షణ ఉండనుంది. మొదటి విభాగమైన ఫైన్ ఆర్ట్స్ లో సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, కంప్యూటర్ స్కిల్ బేసిక్ కోడింగ్ ఉంటుంది. ఎంట్రీచ్మెంట్లో స్పీడ్ మ్యాచ్ యోగా, స్పోకెన్ ఇంగ్లీష్ వివిధ రకాల ఆటలు నేర్పిస్తారు. ఈ శిబిరాన్ని గురువారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరం యొక్క ప్రత్యేకతను గురించి వివరించడం జరిగింది. వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని, వినోదాన్ని పొందుతూ పాఠ్యాంశేతార అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంపుల ద్వారా లభిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా తదుపరి జి ఈ సి ఓ పద్మజ మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరంలో విజ్ఞానంతో పాటు వినోదాల ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థినిలు ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని వారికి కావాల్సినటువంటి అన్ని సౌకర్యాలను వారు సమకూర్చినట్లు ఈ కార్యక్రమం ద్వారా తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లోకిని కిషన్ విద్యార్థులు నేర్చుకునేటటువంటి ప్రత్యేకమైన కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారి బి. పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో రోడ్ల వెడల్పు పై అధికారులు బలవంత సర్వేలు చేయడం సరికాదు.

**స్థానిక ఎమ్మెల్యే పట్టణ ప్రజల ఉపాధిని దెబ్బతీయకుండా చూడాలి.**
**మీడియా సమావేశంలో వేములవాడ బిఆర్ఎస్ నేత చల్మెడ.**







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి అనంతరం ప్రధాన రహదారి వెడల్పు చేయాలని వేములవాడ బి ఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు ప్రభుత్వానికి సూచించారు. వేములవాడ లోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, పోలీసులు, ఇతర అధికారులు బలవంతంగా సర్వేలు నిర్వహించడం సరికాదన్నారు. ఆలయ అభివృద్ధి అనతరం రహదారి వెడల్పులో భాగంగా వ్యాపారులు స్వచ్ఛందంగా రహదారి వెడల్పుకు సహకరిస్తామని తెలుపుతున్నారన్నారు. దేవాలయ అభివృద్ధికి వారు సహకరిస్తున్నప్పుడు అధికారులు వారి సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల ద్వారా చిరు వ్యాపారులు, లాడ్జింగ్, కిరాణం, వస్త్ర దుకాణం, కొబ్బరికాయల దుకాణం, పూల దుకాణం, బెల్లం దుకాణం, ఆటో డ్రైవర్లు ఉపాధి పొందుతున్నారని అన్నారు. పట్టణ ప్రజల ఉపాధి దెబ్బతీసే విధంగా చర్యలు తీసుకోవడం మానాలని తాను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సూచిస్తున్నట్లు తెలిపారు.

# గుర్తుతెలియని కోడె ప్రాణాలు కాపాడిన ఆలయానికి చెందిన గోశాల సిబ్బంది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణం రాజన్న ఆలయ పరిధిలోని పార్వతీపురం ధర్మశాల వెనుక గల వీఐపీ రోడ్డు నందు దిక్కుతోచని స్థితిలో ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తు తెలియని కోడెను అటువైపుగా వెళ్తున్న ఆలయ సిబ్బంది గమనించి, త్వరిత గతిన స్పందించి రాజన్న దేవాలయ గోశాలకు సంబంధించిన అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ తరుణ్ ఆధ్వర్యంలో కోడెకు చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడడం జరిగింది.

రాజన్న భక్తులు స్వామివారికి కోడె మొక్కు రూపేనా సమర్పించడానికి పాలు మరిచిన కోడెలను, జెర్సీ జాతికి సంబంధించినవి కాని కోడెలను, ఎటువంటి అంగవైకల్యం లేని కోడెలను, ఆరోగ్యంగా ఉండే కోడెలను మాత్రమే సమర్పించాలని, సుదూర ప్రాంతాల నుంచి కోడెలను వాహనాలలో తీసుకువచ్చే సమయంలో కోడెలకు ఎలాంటి దెబ్బలు తాకకుండా ఉండేలా, ఆలయ గోశాల నుండి కోడెను తీసుకొని నేరుగా స్వామి వారికి సమర్పించి మొక్కు తీర్చుకొనుటకు నిజ కోడే పేరుతో దేవాలయం నందు కోడె మొక్కు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆలయ వర్గాలు తెలిపారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు రిజిస్ట్రేషన్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి రవళి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన పిఎం కిసాన్, పంట బీమా వంటి పథకాలు ఈ ఫార్మా రిజిస్ట్రీ కి అనుసంధానం చేయడం జరుగుతుంది. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కాని రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని, అనంతరం లబ్ధిదారునికి వచ్చిన ఓటీపీ ధ్రువీకరణ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడం జరుగుతుంది. కావున రైతులందరూ ఫార్మా రిజిస్ట్రీ చేసుకొని గుర్తింపు సంఖ్యను పొందగలరని వివరించడం జరిగింది.

# అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి.

**శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను చేర్పించి, తర్వాత తల్లిదండ్రులు బాధ పడకూడదు.**
**విద్యార్థులను చదువుల పేరుతో ఒత్తిడికి గురి చేసి ప్రాణాలు తీస్తుంది శ్రీ చైతన్య కార్పొరేట్ యజమాన్యాలే.**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్.**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మందా అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల బ్రాంచ్ కి చెందిన శ్రీ చైతన్య కార్పొరేట్ యాజమాన్యం ఎలాంటి అనుమతి లేకుండా మండలంలోని పలు గ్రామాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించే పాఠశాలను రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మందా అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఎలాంటి పర్మిషన్ రాకముందే శ్రీ చైతన్య పాఠశాల ముందస్తు అడ్మిషన్లు ప్రారంభం చేశారని పి ఆర్వోలను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు, ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులతో రాష్ట్రంలో విద్యార్థులను బలి తీసుకుంటున్న సంస్థ శ్రీ చైతన్య సంస్థ అని ఆయన ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా రావడమే అన్నారు. పాఠశాలలో చదువులు చెప్పడానికి వెళ్లే వారికి 25 మంది పిల్లలను అడ్మిషన్ తీసుకురావాలని టార్గెట్ పెట్టి ప్రలోభాలకు గురి చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ముందస్తు అడ్మిషన్ కోసం తిరిగితే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని అని ఆయన హెచ్చరించారు.

# ఫాజుల్ నగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డుపై బైఠాయించిన రైతులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో బిజెపి నాయకుడు చందన్ కుమార్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరుగాలం కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రంలో లారీలు లేక కొనుగోలు జరపడం లేదు అని చెప్పి రైతులతో కలిసి వేములవాడ- కొండగట్టు ప్రధాన రహదారిపై బైటాయించినారు. లారీలను వెంటనే పంపాలని మరి అలాగే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేయాలని స్థానిక అధికారులు వెంట నే స్పందించి ఫాజుల్ నగర్ గ్రామంలో సుమారు20 నెంబర్ కూడా ఇప్పటివరకు వడ్లు కొన్న దాఖలాలు లేవు అని, సుమారు 150 లైన్ ఉన్నది. ఇప్పటికైనా కూడా కొనుగోలు వేగవంతం చేస్తలేరని తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఆశపెట్టి ఓట్లు దండుకున్న ప్రభుత్వం, రైతులను కన్నీరు పెట్టిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టి వెంటనే రైతులకు న్యాయం చేయాలని, అకాల వర్షాలు ఉన్నందున రైతులకు అనేక నష్టం జరిగే అవకాశం ఉందని తెలియజేస్తూ, తక్షణమే ప్రభుత్వం రైస్ మిల్లర్లతో మాట్లాడి లారీలను వేగవంతంగా పంపాలని చెప్పి ఆయన కోరడం జరిగింది.

ఈ రాస్తారోకో కార్యక్రమంలో పోగుల రాకేష్, పెద్ద కూర్మ మల్లేశం, కొండవేని మోహన్, మహేందర్ రెడ్డి, యగుర్ల రాజు, అంజయ్య, ఓదాలు సాయిలు, రైతులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి పోలీసు స్టేషన్ దగ్గర చలివేంద్రం

కూకట్ పల్లి సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిని దృష్టిలో పెట్టుకుని బాలానగర్ డివిజన్ లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు పోలీస్శాఖ, ఎన్జీవోల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని అని పోలీస్ స్టేషన్ ల దగ్గర స్వచ్ఛమైన నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజేష్, ఎస్సైలు, స్వచ్ఛవేద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు..

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com